నవతెలంగాణ

వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి

మంగళవారం 13 జూన్ 2023

తప్పిన పెను అగ్నిప్రమాదం

ఊపిరి పీల్చుకున్నఅధికారులు, హమాలీలు



నవతెలంగాణ-చిట్యాల

మండల కేంద్రంలోని హెచ్‌పి గ్యాస్ గోడౌన్‌కు పెను అగ్ని ప్రమాదం తప్పింది. గుర్తు తెలియని రైతులు తమ పంట పొలాలను సాగు చేసుకునేందుకు పిచ్చి మొక్కలకు నిప్పు పెట్టారు. అక్కడినుండి మంటలు అంటుకుని గ్యాస్ గోడాం ప్రహరీ లోపలికి వచ్చి చేరాయి. మంటలు గోడంలోకి వెళ్తే అందులో ఉన్న గ్యాస్ సిలిండర్లు పేలుతాయని అధికారులు, సిబ్బంది, హమాలీలు పరుగులు పెట్టారు. పరిస్థితిని గమనించిన అధికారులు, హమాలీలు ఏలేటి రామయ్య పల్లి గ్రామ సర్పంచి కుమారుడు ఏలేటి రాజు స్పందించి హుటాహుటిన పంచాయతీకి చెందిన నీటి ట్యాంకర్తో సంఘటన స్థలానికి పంపించి మంటలను ఆర్పారు. దీంతో అధికారులు, హమాలీలు, స్థానిక గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. మంటలు గ్యాస్ గోడాం లోకి ప్రవేశిస్తే పెను ప్రమాదం జరిగేదని చెబుతున్నారు.

స్పందించిన మిషన్ భగీరథ అధికారులు

నవతెలంగాణ కథనానికి స్పందన



నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని గంగారం గ్రామపంచాయతీ పరిధిలో భూపతిపూర్‌లో ఆదివాసీలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యపై సోమవారం నవతెలంగాణ దినపత్రికలో "భూపతిపూర్ లో తాగునీటి కష్టాలు", మరమ్మత్తులకు నోచుకోని చేతిపంపులు, తాగునీటికి తల్లాడుతున్న ఆదివాసీలు, అనే శీర్షిక వచ్చిన కథనానికి మిషన్ భగీరథ అధికారులు స్పందించారు. మిషన్ భగీరథ ఏఈ రామ్ చరణ్ ఆధ్వర్యంలో గ్రామాన్ని సందర్శించి తాగునీటి సౌకర్యాల గురించి పరిశీలించి, రెండు ట్యాంకులకు నీరు సరఫరా చేశారు. నల్లాల ద్వారా నీరు సరఫరా అవుతుండడంతోపాటు రెండు చేతిపంపులను పరమతులు చేశారు. దీంతో భూపతిపూర్ ఆదివాసి గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కారమైంది. నవ తెలంగాణలో వార్త స్పందనకు నీటి సమస్య పరిష్కారమైనందుకు భూపతిపూర్ ఆదివాసి గిరిజనులు నవతెలంగాణ పత్రికకు అభినందనలు తెలిపారు.

అరకొర వసతుల నడుమ పాఠశాలలు పునర్‌ప్రారంభం

ఎండతాపంతో పిల్లలు బెంబేలు

నవతెలంగాణ- వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

హన్మకొండ, వరంగల్ జిల్లాలో అరకొర వసతుల నడుమనే పాఠశాలలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఎండల తీవ్రతతో పిల్లలు బెంబెలెత్తిపోతున్నారు. 42-46 డిగ్రీల మేరకు ఎండలు మండిపోతుండడంతో పిల్లలు అవస్థలు పడుతున్నారు. పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో ఒక్క పూట బడులను నడిపిస్తుండగా, మన రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు భిన్నంగా ఉదయం నుండి సాయంత్రం వరకు బడులను నడుపడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి. హన్మకొండ జిల్లాలో మన వూరు-మన బడి కార్యక్రమంలో మొదటి విడతలో 176 పాఠశాలలను ఎంపిక చేసినా, ఇందులో కేవలం 20 పాఠశాలల్లో మాత్రమే పనులు పూర్తయ్యాయి. 156 పాఠశాలల్లో పనులు పూర్తి కావాల్సి వుంది. ఏకరూప దుస్తులు పూర్తిగా అందలేదు. పాఠ్యపుస్తకాలు సైతం పూర్తిస్థాయిలో అందకపోవడం గమనార్హం. 9 ఏండ్లుగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయకపోవడంతో బడుల్లో సరిపోనూ ఉపాధ్యాయులు లేకుండానే విద్యాసంవత్సరాన్ని పూర్తి చేస్తున్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని సైతం మొక్కుబడిగానే నిర్వహించారు. వరంగల్ జిల్లాలో 500 ఉపాధ్యాయుల పోస్టులు నేటికీ ఖాళీగానే వున్నాయి. మన వూరు-మన బడి కింద తొలి విడత 223 పాఠశాలలను ఎంపిక చేయగా, ఇందులో 27 పాఠశాలల్లోనే పనులు పూర్తయ్యాయి.

హన్మకొండ జిల్లాలో ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు నేటికీ పూర్తిస్థాయిలో చేరుకోకపోవడం గమనార్హం. ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేపట్టకపోవడంతో విద్యార్థులకు సరైన విద్య అందడం లేదు. ఈ విషయంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమం సైతం పూర్తిస్థాయిలో విజయవంతంగా నిర్వహించలేకపోవడం గమనార్హం. హన్మకొండ జిల్లాలో జూన్ 3వ తేదీ నుండి 9వ తేదీ వరకు నిర్వహించారు. మొదటి తరగతిలో 1,608 మందికి ప్రవేశం కల్పించారు. 2వ తరగతి నుండి 12వ తరగతి వరకు 1,671 మందికి ప్రవేశాలు ఇవ్వడం జరిగింది. మొత్తంగా 3,279 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో భాగంగా ప్రవేశాలను పొందారు. బడిబాటను ఈనెల 17వ తేదీ వరకు కొనసాగించేలా నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించి పూర్తిస్థాయిలో డ్రాపవుట్స్‌ను నియంత్రించే చర్యలను చేపట్టారు. హన్మకొండ జిల్లాలో 533 ప్రభుత్వ పాఠశాలలున్నాయి. 314 ప్రాథమిక పాఠశాలల్లో 13 వేల 827 మంది విద్యార్థులు, 72 ప్రాథమికోన్నత పాఠశాలల్లో 3 వేల 495 మంది, 147 ఉన్నత పాఠశాలల్లో 15 వేల 568 మంది విద్యార్థులున్నారు. కాగా ఎండలు తీవ్రంగా ఉండడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. జిల్లాలో 42 డిగ్రీల నుండి 46 డిగ్రీల ఉష్ణోగ్రతలు రికార్డవుతున్నాయి. ఈ క్రమంలో సోమవారం విద్యాసంవత్సరం పునర్‌ప్రారంభించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు తరగతులను నిర్వహిస్తుండడంతో తరగతి గదుల్లో వేడిమిని విద్యార్థులు తట్టుకోలేక తల్లడిల్లిపోతున్నారు. ఎండల తీవ్రత నేపథ్యంలో ఒక్కపూట బడులు నిర్వహిస్తే బాగుంటుందని ఉపాధ్యాయ సంఘాలు, తల్లిదండ్రులు కోరుతున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక్క పూట బడులను నిర్వహిస్తుండడం గమనార్హం.

అందని పాఠ్యపుస్తకాలు

హన్మకొండ జిల్లాకు 2 లక్షల 61 వేల 68 పాఠ్య పుస్తకాలు అవసరముండగా, ఇప్పటి వరకు 1 లక్షా 34 వేల 258 పాఠ్యపుస్తకాలు మాత్రమే చేరాయి. జిల్లాకు 1లక్షా26వేల210 పాఠ్యపుస్తకాలు ఇంకా రావాల్సి ఉంది. ఏకరూప దుస్తులు సైతం కేవలం 40 శాతమే చేరాయి. మరో 60 శాతం దుస్తులు చేరాల్సి ఉంది.



నత్త నడకన 'మన వూరు - మన బడి' పనులు

హన్మకొండ జిల్లాలో 533 పాఠశాలలున్నాయి. 'మన వూరు-మన బడి' కార్యక్రమం కింద తొలి విడతలో హన్మకొండ జిల్లాలో 176 పాఠశాలలను ఎంపిక చేశారు. ఇందులో 20 పాఠశాలల్లోనే పనులు పూర్తయ్యాయి. 156 పాఠశాలల్లో పనులు నేటికీ పూర్తి కాకపోవడం గమనార్హం. వరంగల్ జిల్లాలో 645 ప్రభుత్వ పాఠశాలలున్నాయి. ఇందులో 'మన వూరు - మన బడి' కార్యక్రమం కింద తొలి విడతలో 223 పాఠశాలలను ఎంపిక చేయగా, 27 పాఠశాలల్లో మాత్రమే పనులు పూర్తయ్యాయి. మరో 196 పాఠశాలల్లో పనులను పూర్తి చేయాల్సి వుంది.

వరంగల్‌లో 500 పోస్టులు ఖాళీ

వరంగల్ జిల్లాలో 500 టీచర్ పోస్టులు ఖాళీగా వున్నాయి. జిల్లాలో 3,040 మంది ఉపాధ్యాయులు వుండాల్సి వుండగా, కేవలం 2,540 మంది ఉపాధ్యాయులు మాత్రమే పనిచేస్తున్నారు. మరో 500 పోస్టులు నేటికీ ఖాళీగానే వున్నాయి.



ముగిసిన జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ అంత్యక్రియలు

శోకసంద్రమైన మల్లంపల్లి



నవతెలంగాణ-ములుగు

బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు, జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్(47) పార్థివ దేహానికి సోమవారం ఆయన స్వగ్రామం ములుగు జిల్లా మల్లంపల్లిలో అంత్య క్రియలు ముగిశాయి. జగ దీష్ అకాల మరణంతో జిల్లా అంతటా విషాదఛాయలు అలుముకున్నాయి. ఉద్యమ కుసుమం జగదీష్ పార్థివ దేహాన్ని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సందర్శించి గులాబీ జెండాను కప్పి సంతాపాన్ని వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఉద్యమకాలంలో తనవెంట నడిచిన సహచరులు ఇక మీదట లేరని ఆవేదన వ్యక్తం చేశారు. కుసుమ జగదీశ్వర్ పార్థివ దేహానికి రాష్ట్ర మంత్రులతోపాటు పలువురు నేతలు పార్టీల కతీతంగా అంతిమయాత్రలో పాల్గొన్నారు. జగదీశ్వర్ మతితో మల్లంపల్లి మండలం శోకసంద్రంలో మునిగింది. ఏ నోట విన్నా ఆయన చేసిన ఉద్యమ పోరాటాలు గురించే.. ఆయన చేసిన ప్రజా సేవ గురించే వినిపించింది. కుసుమ జగదీశ్వర్ ఉద్యమ సమయం మంచి ఉమ్మడి జిల్లావాసులందరికీ సుపరిచితమైన నేత కావడంతో ఆయన కడసారి చూపు కోసం పార్టీలకతీతంగా వచ్చి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఆయనతో ఉన్న సత్సంబంధాలతో వివిధ శాఖల అధికారులు కూడా తరలివచ్చి నివాళి అర్పించారు. ములుగు జిల్లాకు చెందిన బీఆర్ఎస్ శ్రేణులంతా తరలివచ్చారు.

జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఘన నివాళి

జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ మరణం దురదష్టకరం జిల్లా ఎస్పీ గౌష్ ఆలం అన్నారు. సోమవారం జగదీష్ పార్థివ దేహానికి నివాళులర్పించారు. కుసుమ జగదీష్ అకాల మరణం చెందినట్లు సమాచారం అందగానే హుటాహుటిన జిల్లా ఎస్పీ హాస్పిటల్ కు చేరుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి వెనువెంటనే పోలీస్ డిపార్ట్మెంట్ ద్వారా చేపట్టాల్సిన చర్యలను ప్రారంభించారు. జగదీష్ కుటుంబాన్ని పరామర్శించడానికి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ మల్లంపల్లికి వస్తున్నట్లు సమాచారం అందగానే తగు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా 400 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తు చేపట్టి కార్యక్రమాన్ని సజావుగా నడిపించారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డి అశోక్ కుమార్, ఏఎస్పి ఏటూరునాగారం సిరిశెట్టి సంకీర్త్, అదనపు ఎస్పీ సదానందం డిఎస్పి రవీందర్, ఆర్ఐ అడ్మిన్ వెంకటనారాయణ, ఆర్ఐ ఎంటీఓ కిరణ్, జిల్లాలోని సిఐలు, ఎస్ఐలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



ఆదివాసీ గ్రామాల్లోనే పెసా సభలు పెట్టాలి

నవతెలంగాణ-మంగపేట

రాజ్యాంగంలో పేర్కొన్న విధంగా 50 శాతం ఆదివాసీ గిరిజన జనాభా ఉన్న గ్రామాల్లో మాత్రమే పెసా గ్రామసభలు పెట్టి ఇసుక రీచ్(క్వారీ)లను ఏర్పాటు చేసే విధంగా మండల అధికారులకు ఆదేశాలివ్వాలంటూ మండలంలోని రమణక్కపేటకు చెందిన గ్రామస్తులు సోమవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మంచర్ల మురళీకష్ణ, గుమ్మల కోటేశ్వర రావు, బట్ట చందర్ రావు, మంచర్ల సూర్యం, పయ్యావుల విష్ణమూర్తి, ఇందారపు లక్ష్మణ్ రావులు మాట్లాడుతూ మండలంలో గిరిజనేతర, గిరిజనుల రిజర్వేషన్ సమస్య 18 సంవత్సరాలుగా కోర్టుల పరిధిలో ఉండగా మండల అధికారులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ గోదావరి పరివాహక ప్రాంత గ్రామపంచాయతీలలో ఎలాంటి అనుమతులు లేకుండా రాజ్యాంగంలో పొందిపర్చిన 50 శాతం గిరిజనులున్న గ్రామాల్లో మాత్రమే పెసా సభలు పెట్టాలన్న నిభందనలుండగా కోర్టు దిక్కరణకు పాల్పడుతూ కొందరు గిరిజనుల వత్తిడితో ఇసుక కాంట్రాక్టర్లు, బ్రోకర్లు ఇచ్చే లంచాలకు ఆశపడుతూ చట్టాలకుతూట్లు పొడుస్తూ మెజార్టీ గిరిజనేతరుల పొట్టకొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఈ పాపం ఊరికేపోదని తమకు కలిగే నష్టం వారి కుటుంబాలను వేదిస్తుందని శాపనార్థాలు పెట్టారు. మండలంలోని రమణక్కపేట రెవిన్యూ గ్రామం పూర్వం నుండి బీసీ, ఎస్సీ కులాలతో మాత్రమే నిర్మించిన గ్రామమని గ్రామంలో అక్కడక్కడ ఉన్న గిరిజనేతరులు వలసవాదులని తెలిపారు. అక్రమ ఇసుక క్వారీల కోసం గ్రామంలో లేని ఆదివాసీలను తయారు చేసి పెసా సభలు పెడతామంటూ ఊరుకునేదిలేదని హెచ్చరించారు. ఇసుక క్వారీల నిర్వాహణ వల్ల తమ విలువైన మెట్ట భూములు సాగుకు పనికి రాకుండాపోవడమే కాకుండా గోదావరి కోతతో గ్రామానికి ముప్పు పొంచి ఉన్నదని ఇప్పటికే మండల కేంద్రంలో గోదావరి కోతకు రైతులకు చెందిన విలువైన మెట్ట భూమలు 150 ఎకరాల వరకు గోదవరి కోతకు గురై రైతులు వీధినపడ్డారని మండల కేంద్రానికి సైతం గోదావరి కోత ముప్పుపొంచి ఉన్నదని మండల కేంద్రం ప్రజలు భయాందోళన చెందుతున్నారని గుర్తు చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ప్రభుత్వం మండలంలోని సమస్యలపై దృష్టి సారించి మండలంలోని మెజార్టీ ప్రజల మనోభావాలను దృష్టిలో పెట్టుకుని అక్రమంగా ఏర్పాటు చేస్తున్న పెసా గ్రామ సభలు, ఇసుక క్వారీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మండలంలోని అన్ని పార్టీలలో పని చేస్తున్న నాయకులు సైతం పార్టీలు వీడి గిరిజన, గిరిజనేతర సమస్యలపై దృష్టి సారించి ఏకైక ఎజెండాతో పని చేయాలని కోరారు.



మొక్కజొన్న బస్తాల లారీ బోల్తా.. ఒకరి మృతి

సరైన రోడ్డు లేకనేనని గ్రామస్తుల ఆందోళన

నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని హర్షణపల్లి గ్రామంలో గోదముల నిల్వ కేంద్రాలు నిర్మించి సంవత్సరాలు గడుస్తున్న సరైన దారి లేక భారీ వాహనాలు బోల్తా పడిన సంఘటనలు జరిగినప్పటికీ అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించడంతో సోమవారం ఒక నిండు ప్రాణం మొక్కజొన్నల లారీ బోల్తా పడగా బస్తాల క్రింద పడి బలి అయిన సంఘటన జరిగింది. సోమవారం బోలనపల్లె గ్రామంలో ఉన్న తన కూతురు ఇంటికి వెళ్లడానికి మామిడిపల్లి సమ్మక్క(70) గోదాములకు వెళ్లే దారి నుండి నడుచుకుంటూ వెళ్తోంది. ఈ క్రమంలో పక్కనుండి వెళ్తున్న లారీ ఒక్కసారిగా బోల్తాపడడంతో మొక్కజొన్న బస్తాలు సమ్మక్కపై పడి అక్కడికక్కడే మతి చెందింది. విషయం తెలుసుకున్న గ్రామస్తులు గోదాం ప్రాంతానికి వచ్చి సరైన దారి లేనందున లారీలు బోల్తాపడడం జరుగుతుందని దీంతో ఒకరి ప్రాణం పోయిందని ఆందోళన చేపట్టారు. మొక్కజొన్న బస్తాలకు నిప్పంటించగా పోలీసులు చేరుకొని ఆందోళన కారులకు నచ్చజెప్పి ఆందోళన విరమింప చేశారు. మతి చెందిన సమ్మక్క మతదేహాన్ని కుటుంబ సభ్యులు దారిపై ఉంచి న్యాయం చేయాలని ఆందోళన నిర్వహించారు. పోలీసుల జోక్యంతో ఆందోళన విరమింప చేశారు. మతురాలి కుమారుడు మామిండ్ల సారయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై నగేష్ తెలిపారు.

ఏనుమాముల మార్కెట్ కు ఐదు రోజులు సెలవు

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ రేపటి (బుధవారం) నుండి వరుసగా ఐదు రోజులపాటు బంద్ ఉంటుందని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ దిడ్డి భాగ్యలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎండల తీవ్రత పెరుగుతున్నందున గుమస్తాలు, హమాలీల ఇబ్బందుల దశ్య చాంబర్ ఆఫ్ కామర్స్ విజ్ఞప్తి మేరకు సెలవులు ఇస్తున్నట్లు ఆమె తెలిపారు. బుధవారం యార్డు బంద్, గురు, శుక్రవారాలు ఎండలు తీవ్రంగా ఉన్నందున, శనివారం వారాంతపు యార్డు బంద్, ఆదివారం వారాంతపు సెలవు మొత్తం వరుసగా ఐదు రోజులు మార్కెట్ యార్డు బంద్ ఉంటుందని అన్నారు. సోమవారం నుండి మార్కెట్ యధావిధిగా పున ప్రారంభమవుతున్నట్లు ఆమె తెలిపారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేస్తాం

ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం

నవతెలంగాణ- హనుమకొండ

రాష్ట్రంలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వం కషి చేస్తోందని ప్రభుత్వ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. సోమవారం ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా హనుమకొండ బాలసముద్రంలోని పలు కాలనీల్లో బాల కార్మికులకు వారి తల్లిదండ్రులకు బాల కార్మిక వ్యవస్థపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. బాలలందరిని బడికి పంపించి వారిని భావి భారత పౌరులుగా తీర్చిదిద్ది బాల కార్మిక వ్యవస్థను అంతం చేసేంత వరకు పోరాడుతునే ఉండాలని పిలుపునిచ్చారు. బలపం పట్టాల్సిన చేతులు బండెడు చాకిరితో ఛిద్రమైపోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. నేటి బాలలే రేపటి పౌరులు అంతేగాని నేటి బాలలే రేపటి కార్మికులుగా మారకూడదని హితవు పలికారు. పిల్లలందరూ పనిలో కాదు - బడిలో ఉండాలి అనే ఉద్దేశంతో సీఎం కేసిఆర్ రాష్ట్రంలో గురుకుల విద్య సంక్షేమ పథకం ద్వారా 9,47,200 మంది విద్యార్థులకి నాణ్యమైన విద్యను అందిస్తున్నారని తెలిపారు. 2011 గణాంకాల ప్రకారం ఇండియాలో 10.1 మిలియన్ల బాల కార్మికులు ఉన్నారని, వీరిలో 8.1 మిలియన్ల



బాల కార్మికులు గ్రామీణ భారతంలోనే ఉన్నారని, ప్రపంచ వ్యాప్తంగా 21 కోట్ల 70 లక్షల మంది బాల కార్మికులు ఉన్నారని చెప్పారు. 5-14 ఏండ్లలోపు బాలల్ని పనిలో వినియోయోగించడం నేరంగా పరిగణించబడుతుందని ఆఫ్రికా, ఆసియా-పసిఫిక్ ప్రాంత దేశాల్లోనే 90 శాతం బాల కార్మికులు మగ్గుతున్నారని అన్నారు ఒక్క ఆఫ్రికాలోనే 7.1 కోట్ల మంది బాల కార్మికులు ఉన్నారని 5-17 ఏండ్ల లోపు ఉన్న 7.3 కోట్ల బాలలు అత్యంత ప్రమాదకర పనుల్లో జీవితాన్ని వెళ్ళబుచ్చుతున్నారని తెలిపారు. 2025 నాటికి బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా అంతం చేయడానికి ప్రపంచ దేశాలు కృషి చేస్తున్నాయని అన్నారు.

తెలంగాణ రన్ విజయవంతం

పెద్ద సంఖ్యలో పాల్గొన్న యువత, ప్రజలు

నవతెలంగాణ-భూపాలపల్లి

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో సోమవారం 2 కే రన్‌ను జిల్లా ఎస్పీ జె సురేందర్ రెడ్డి, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ రన్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియం నుండి ప్రారంభమై, అంబేద్కర్ సెంటర్ వరకు కొనసాగి, తిరిగి అంబేద్కర్ స్టేడియం వరకు జరిగింది. పట్టణంలోని ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, విద్యార్థులు ,యువత, పోలీస్ సిబ్బంది, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఎస్పీ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన 2కే రన్‌లో స్వచ్ఛందంగా పాల్గొన్న ప్రజలు, ప్రజాప్రతినిధులు, యువతీ యువకులకు కతజ్ఞతలు తెలిపారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రతీ కార్యక్రమంలో భాగస్వాములు అయ్యి, విజయవంతం చేస్తున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు రక్షణగా నిలుస్తున్న తెలంగాణ పోలీసులు, దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలుస్తున్నారంటే, ప్రభుత్వం పోలీసు శాఖపై ప్రత్యేక దష్టి సారించిందని పేర్కొన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ శారీరక వ్యాయామం చేయాలని అన్నారు. జీవితంలో ఆస్తుల కన్నా మంచి ఆరోగ్యాన్ని సంపాదించడం చాలా ముఖ్యమని ఎస్పి గారు పేర్కొన్నారు. ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ.. శాంతి భద్రతలు అదుపులో ఉంటేనే సమాజంలో ప్రశాంత జీవనం సాధ్యమవుతుందని అన్నారు. పెట్టుబడులు వస్తాయని అన్నారు. తెలంగాణా



రాష్ట్రాన్ని అభివద్ధి, సంక్షేమ రంగాల్లోనే గాక పోలిసింగ్‌లో కూడా దేశం లోనే నెంబర్‌వన్ స్థాయిలో నిపిపిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందని అన్నారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ .. తెలంగాణా రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని అన్నారు. జిల్లా ప్రజలు ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జెడ్పీ చైర్మన్ గండ్ర జ్యోతి, అడిషనల్ కలెక్టర్ దివాకర, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర ప్రసాద్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ వి శ్రీనివాసులు, భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ సెగ్గం వెంకటరాణి, వైస్ చైర్మన్ హరిబాబు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రమేష్, డిఎస్పీలు రాములు, రామ్మోహన్ రెడ్డి, కిషోర్, జిల్లా పరిధిలోని ఇన్స్పెక్టర్ లు, ఎస్సై లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పారదర్శకంగా ఈవీఎం యంత్రాల నిర్వహణ

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో జూన్ 12 నుంచి 22 వరకు పారదర్శకంగా ఈవీఎం యంత్రాలను ఎఫ్ఎల్‌సి(ఫస్ట్ లెవల్ చెకింగ్) ఈసీఐఎల్ ఇంజనీర్ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. సోమవారం రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈవీఎం గోదాం కేంద్రం వద్ద ఈవీఎం మిషన్లో ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జూన్ 12 నుంచి జూన్ 22 వరకు ఈవీఎం యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రక్రియ 4గురు ఈసిఐఎల్ ఇంజనీర్ల ఆధ్వర్యంలో జరుగుతుందని తెలిపారు. మన జిల్లాకు వచ్చిన 574 బ్యాలెట్ యూనిట్లు,448 కంట్రోల్ యూనిట్లు, 483 వివి ప్యాట్లు యంత్రాల పనితీరు పరిశీలించడం జరుగుతుందని, ఈవిఎం ఎఫ్.ఎల్.సి పై 3 రోజుల క్రితం అన్ని రాజకీయ పక్షాలకు సమాచారం అందించామని తెలిపారు. జూన్ 22 వరకు ప్రతిరోజు ఉదయం 9 నుంచి సాయంత్రం 7:00 వరకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా ఈవిఎం యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకింగ్ నిర్వహించడం జరుగుతుందని, ఈవీఎంత్రాలపై ఎటువంటి అనుమానాలకు తావు లేకుండా ప్రక్రియ జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈవీఎం ఫస్ట్ లెవెల్ చెకింగ్ ముగిసిన తర్వాత 1000 ఓట్లతో మాక్ పోలింగ్ నిర్వహిస్తామని, అప్పుడు కంట్రోల్ యూనిట్ లో వచ్చిన ఓటు వివరాలు వివి పాట్ స్లిప్పుల వివరాలను చెక్ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ ఆర్డిఓ శ్రీనివాస్ తహసిల్దార్ ఇక్బాల్, ఎలక్షన్ సిబ్బంది పాత్రికేయులు సంబంధిత అధికారులు వివిధ రాజకీయ పార్టీలు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి, పల్లె ప్రగతి దినోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

జూన్ 18న ప్రతి గ్రామంలో తాగునీటి, జూన్ 15న పల్లె ప్రగతి దినోత్సవాలు నిర్వహించుటకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. సోమవారం ఇల్లందు అతిథి గహంలో సంబంధిత ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో కలెక్టర్ రివ్యూ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం మిషన్ భగీరథ కార్యక్రమం చేపట్టిందని, దీని కింద జిల్లాలోని మున్సిపాలిటీకి, గ్రామాలకు బల్క్ నీటి సరఫరా అందిస్తుందని అన్నారు. 425 ఆవాసాలకు మిషన్ భగీరథ ఇంటర్ పనులు పూర్తిచేసే నల్ల ద్వారా నీటి సరఫరా చేస్తున్నామని తెలిపారు. జూన్ 18న నిర్వహించే మంచినీటి దినోత్సవానికి ముందస్తుగా పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలోని ఆవాసాలలో పర్యటించి తాగునీటి సరఫరా సంబంధించి క్షేత్రస్థాయి సమాచారం సేకరించాలని తెలిపారు. గ్రామాలలో నీటి సరఫరా ఎన్ని రోజులకు వస్తుంది, ఎలా వస్తుందో వివరాలు సేకరించాలని తెలిపారు. పల్లె ప్రగతి మంచినీటి దినోత్సవం నాడు నిర్వహించే గ్రామ సభలో ఎలాంటి ఇబ్బందులు జరగకుండా క్షేత్రస్థాయిలో ఎక్కడైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే గుర్తించి వాటి నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మిషన్ భగీరథ తాగునీటి నాణ్యత పై విస్తతంగా గ్రామాలలో అవగాహన కల్పించాలని అన్నారు. తాగునీటి స్టెబిలైజేషన్ పనులు కూడా పూర్తయిన నేపథ్యంలో బయట మినరల్ వాటర్ కంటే మిషన్ భగీరథ నీరు నాణ్యత బాగుంటుందని తెలిపారు. జూన్



18న జిల్లాలోని అన్ని గ్రామాల సర్పంచులు ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులతో వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ సందర్శన చేయాలనిఅన్నారు. తాగునీటి ఎలా శుద్ధి చేసి గ్రామాలకు సరఫరా చేస్తాము ప్రజాప్రతినిధులకు వివరించాలని, ప్రజలలో ఉన్న అపోహలు తొలగించి మిషన్ భగీరథ నీరు ఉపయోగించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. మంచినీటి దినోత్సవ నిర్వహణపై సమీక్ష సమావేశం నేపథ్యంలో చాలామందికి కుర్చీలు లేకపోవడం పట్ల కలెక్టర్ అసంతప్తి వ్యక్తం చేశారు. భవిష్యత్తులో జరిగే కార్యక్రమాలకు ఇలాంటి పొరపాట్లు పునరావతం కాకుండా జాగ్రత్త వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో విజయలక్ష్మి, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ నిర్మల, డీపీఓ ఆశాలతా, ఎంపిఓలు, పంచాయతీ కార్యదర్శులు, ఏపిఎంలు సీసీలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మండల సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించిన కాంగ్రెస్ సర్పంచులు

నవతెలంగాణ- కాటారం

కాటారం మండలం చెందిన సర్పంచులు సర్వసభ సమావేశాన్ని బహిష్కరించారు. చేసిన పనులకు బిల్లు చెల్లించడంలో ప్రభుత్వం విఫలం అవుతుందని ఆరోపించారు. అప్పులు చేసి ప్రతి గ్రామ పంచాయతీలో నిరంతరం గ్రామ అభివద్ధికి శ్రమిస్తూ పనిచేస్తున్న మాపై ప్రభుత్వం వివక్ష చూపడం ఎంతవరకు సమంజసం అని ఆవేదన వ్యక్తం చేశారు. నిధులు ఇవ్వకుండా గ్రామపంచాయతీలను 8 నెలలుగా వేధిస్తున్నారని పారిశుద్ధ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వడం లేదని సర్పంచులు ఆరోపించారు. సర్వసభ్య సమావేశానికి ముందు వివిధ శాఖల అధికారులు తమ ప్రగతి నివేదిక ఇవ్వాల్సి ఉండగా ఎక్కువ శాతం అధికారులు నివేదికలు ఇవ్వలేదు. గతంలో మండల సమావేశాలలో నివేదికలు ఇవ్వాలని తీర్మానాలు చేసినప్పటికీ అధికారులు పెడిచెవినా పెడుతుండటం పట్ల ప్రజా ప్రతినిధులు తీవ్ర అభ్యంతరం తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటారం ఎంపీపీ పంతకాని సమ్మయ్య, వైస్ ఎంపీపీ చీర్ల తిరుమల తిరుపతి, సర్పంచులు తేప్పల దేవేందర్ రెడ్డి. అంగజాల అశోక్,ఎంపిటిసి లు తోట జనార్ధన్, ఉడుముల విజయ రెడ్డి, రవీందర్ రావు, రూపా దేవి, పొట్ల బక్కమ్మ, బాసాని రవి, గోడ మమత, ఎంపీడీవో శంకర్ నాయక్, కో ఆప్షన్ నెంబర్ అజీజ్, మండలంలోని వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి కటకట

పైపులను మరమ్మత్తులు చేయాలని విజ్ఞప్తి

నవతెలంగాణ-గోవిందరావు పేట

గత వారం రోజులుగా తాగునీరు అందక పసర ప్రజ లు ఇబ్బందులు పడు తున్నా రు. ఎండాకాలం నీటి అవస రం అధికంగా ఉంటుంది. ఇ లాంటి పరిస్థితుల్లో వారం రోజులు తాగునీరు అందక పోతే ఆ ప్రజల జీవన విధానం ఎలా ఉంటుంనేది ప్రజా ప్రతినిధులకు పట్టదా అని



ప్రశ్నిస్తున్నారు. గత వారం రోజుల క్రితం 163 జాతీయ రహదారి అభివృద్ధి పనుల్లో భాగంగా ప్రోక్లైన్ తో పనులు తోడుతున్న క్రమంలో మూడు ప్రదేశాల్లో పైపులైన్ దెబ్బతింది. మిషన్ భగీరథ పైప్ లైన్ దెబ్బతిన్న ఇప్పటివరకు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపి స్తున్నారు. వారం రోజులుగా సర్పంచ్ కానీ అధికారులు కానీ స్పందించకపోవడం గమనార్హం. సమీప కుటుంబీకుల బోర్లను ఆశ్రయిద్దాం అన్నా కూడా బోర్లు కూడా అడుగంటిపోయాయి. భావులలో చుక్క నీరు లేదు. ఇలాంటి పరిస్థితుల్లో నరకయతన అనుభవిస్తున్న సర్పంచ్ పంచాయతీ పాలకవర్గం అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం శోచనీయం. సంబంధిత గుత్తేదారుపై చర్యలు చేపట్టకుండా పైపులైన్లు మరమ్మతు చేయించకుండా చోద్యం చూస్తున్న పరిస్థితి. తమ సమస్య పరిష్కరించకుంటే తాగునీటి కోసం 163వ జాతీయ రహదారిపై ఖాళీ బిందెలతో నిరసన ప్రదర్శన చేపడతామని మహిళలు హెచ్చరిస్తున్నారు. సంబంధిత అధికారులను ఫోన్ ద్వారా సంప్రదించినా ఎలాంటి స్పందన లేదని ప్రజలు వాపోతున్నారు.

ఇబ్బంది పడుతున్నాం : జాల వెంకన్న, పస్రా



వారం రోజులుగా పైప్ లైన్ నీరు రాకపోవడం వల్ల కుటుంబం అంతా ఇబ్బందులు పడుతున్నాం. ఇక చిన్న పిల్లల పరిస్థితి దారుణంగా ఉంది. గ్రామ పాలకులు కూడా పట్టించుకోకపోవడం దురదష్టకరం. సర్పంచ్ గ్రామపంచాయతీ సిబ్బంది స్పందించి వెంటనే పైప్ లైన్లను మరమ్మత్తు చేసి తాగునీటి సమస్య పరిష్కరించాలి.

గాలి దుమారానికి లేచిన ఇంటి పైకప్పులు



నవతెలంగాణ-గణపురం

మండలంలోని సీతారాంపురం శివారు బంగ్లా పల్లె గ్రామంలో సోమవారం గాలి దుమారానికి ఐదుగురి ఇంటి పైకప్పులు లేచి కిలోమీటర్ దూరంలో పడ్డాయి. బంగ్లా పల్లె గ్రామానికి చెందిన రామ్‌సింగ్, మంగలి రాధా కిరణ్, పోచమల్లు నరేష్‌కు చెందిన ఇండ్లు గాలి దుమారంతో పైకప్పులు లేచి పోయాయి. కొన్ని ఇండ్లు నేలమట్టమయ్యాయి. దీంతో బాధితులు తీవ్ర నష్టం జరిగినట్లు వాపోయారు. తమను ఆదుకోవాలని ప్రభుత్వానికి మొరపెట్టుకున్నారు.

కాళేశ్వరం దేవస్థానంలో ఉద్యోగ ఖాళీల భర్తీకి ఇంటర్వ్యూలు

దేవస్థానం కార్య నిర్వహణ అధికారి ఎస్ మహేష్

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని కాళేశ్వరం ముక్తేశ్వర ఆలయంలో ఖాళీగా ఉన్న శృతి, తాళం ఉద్యోగుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు దేవస్థానం కార్య నిర్వహణ అధికారి ఎస్ మహేష్ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. అభ్యర్థుల ఎంపిక ఈనెల 15వ తేదీ ఉదయం 11 గంటలకు దేవస్థాన కార్యాలయంలో దేవదాయ శాఖ కమిషనర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెలక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూ ప్రాక్టికల్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇదివరకే అభ్యర్థులకు కాల్ లెటర్స్ పంపించినట్లు వెల్లడించారు.

ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలి

జిల్లా అదనపు(రెవెన్యూ) కలెక్టర్ వైవి గణేష్



నవతెలంగాణ - ములుగు

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అదనపు(రెవెన్యూ) కలెక్టర్ వైవీ గణేష్ జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం జిల్లా వివిధ శాఖ అధి కారులతో కలసి జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ వైవి గణేష్ సోమవారం నిర్వ హించారు. ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి తమ వెంట తెచ్చుకొన దరఖాస్తుల ను జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ వైవి గణేష్ స్వీకరించారు. జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై స్వీకరించిన దరఖాస్తులను సంబం ధిత జిల్లా అధికారులకు సమావేశ మందిరంలో నే సిఫారస్ చేసినారు. తమ శాఖకు సంబంధించి వచ్చిన అర్జీలను సత్వరమేపరిష్కరించాలని, తిరస్కరిం చిన వాటికి సవివరమైన వివరణ ఇవ్వాలని అనారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు 19 దరఖాస్తులు రాగా, ఇందులో 16 రెవెన్యూ శాఖకు, 1 ఇసుక క్వారీ గురించి, 2 ఇతర శాఖలకు చెందినవి ఉన్నాయి. స్వీకరించిన వాటిలో కొన్నింటిని సత్వరమే పరిష్కరించారు. జిల్లా మత్స్యశాఖ శ్రీపతి, జిల్లా విద్యాశాఖ అధికారి పానిని, ఎల్ డి ఎం రాజ్ కుమార్, బిసి వెల్ఫర్ ఆఫీసర్ లక్ష్మణ్, జిల్లా పరిశ్రమల అధికారి, శ్రీనివాస్, జిల్లా ల్యాండ్ సర్వే అధికారి రాజా నరసయ్య, మిషన్ భగీరదా జెటిఓ నాగరాజ్, తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదుదారులకు న్యాయం చేసేలా పనిచేయాలి

జిల్లా ఎస్పి జె సురేందర్‌రెడ్డి



నవతెలంగాణ-భూపాలపల్లి

పోలీసు స్టేషన్ కు వచ్చే పిర్యాదుదారుల సమస్యల పట్ల విచారణ జరిపి చట్ట పరంగా బాధితులకు న్యాయం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి జె సురేందర్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో ప్రజాదివాస్ కార్యక్రమం సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన 14 మంది బాధితుల నుంచి పిర్యాదులు స్వీకరించిన ఎస్పి సంబంధిత పోలిసు స్టేషన్ అధికారులతో మాట్లాడారు. పోలిస్‌శాఖ పరిధి ప్రతి అంశాన్ని చట్ట పరిధిలో పరిష్కరించడంతోపాటు బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

అడిషనల్ కలెక్టర్ ఉమశంకర్



నవతెలంగాణ-చిట్యాల

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అడిష నల్ కలెక్టర్ ఉమా శంకర్ అ న్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవి ర్భావ దశాబ్ది ఉత్సవాలలో భా గంగా ఈనెల 14న మండల కేంద్రంలోని సామాజిక ఆసుప త్రిలో ఆరోగ్య దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆయన సోమవారం ఆసుపత్రిలో ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఏర్పాటుచేసిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ వైద్యానికి దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులను మెరుగుపరుస్తుందని చెప్పారు. ప్రభుత్వ వైద్యం పట్ల ప్రజలకు నమ్మకం కలిగేలా వైద్య సేవలను విస్తతపరచాలని సూచిం చారు. ఈ సమావేశంలో డీఎంహెచ్ఓ శ్రీరామ్, డీసీహెచ్ఎస్ జీడి తిరుపతి, డిప్యూటీ డిఎంహెచ్ఓ కొమురయ్య, శ్రీదేవి, సిహెచ్‌సి, పిహెచ్‌సి, వైద్య బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

ఫెస్టిసైడ్, ఫర్టిలైజర్స్ డీలర్లకు అవగాహన



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని ప్రయివేటు విత్తనాల, ఎరువుల, పురుగు మందుల దుకాణ వ్యాపారులకు వ్యవసాయ, పోలీస్ శాఖల అధికారుల ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని కొయ్యూరు గ్రామంలోని రైతు వేదికలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ మహేష్ మాట్లాడారు విత్తన వివరాలను స్టాక్ రిజిస్టర్‌లో పొందపరచాలన్నారు. అంతే కాకుండా విత్తన కంపెనీ సోర్స్ సర్టిఫికేట్ ఉన్న వాటినే అమ్మకం చేయాలన్నారు. ప్రతి రైతు బాధ్యతగా బిల్లు తీసుకొని పంట కాలం అయిపోయే వరకు బిల్లు, వితన సంచులను దాచుకోవాలని సూచించారు. విత్తనాల కతిమ కొరత సష్టించి అధిక ధరలకు అమ్మితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ అధికారులు, మండల ఫర్టిలైజర్స్ డీలర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల్లోనే విద్యార్థులను చదివించాలి



నవతెలంగాణ-గణపురం

ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చదివించాలని ఎంపీపీఎస్ పాఠశాల ప్ర ధానో పా ధ్యాయ ుండు రాచకొండ భాస్కర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆర్డిటి స్వచ్ఛంద సంస్థతో కలిసి చెంచు కాలనీలో విద్యార్థుల తల్లిదం డ్రులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్కారు పాఠశాలలో విద్యార్థులు చదువుకోవడం వల్ల మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా ఆర్డిటి స్వచ్ఛంద సంస్థతో కలిసి ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలో చదివించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచిత భోజనంతో పాటు మంచి విద్యను అందిస్తామని అన్నారు. యూనిఫామ్ అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దాసరి చంద్రమౌళి. కందుకూరి నరసింహమూర్తి, కోమల, శ్రీదేవి, ఆర్డిటి సంస్థ నుండి హనుమంతరావు, పద్మ, స్వరూప, దుర్గ, సరిత, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తులు, పుస్తకాలు పంపిణీ



నవతెలంగాణ-మంగపేట

వేసవి సెలవులు అనంతరం సోమవారం నుండి తెరుచుకున్న అన్న యాజమాన్యాల పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి లకావత్ రాజేష్ కుమార్ విద్యార్థులకు దుస్తులు, పాఠ్య పుస్తకాలను అందజేశారు. మండల వ్యాప్తంగా 65 పాఠశాలలు పునః ప్రారంభం కాగా ఆయా పాఠశాలలకు హాజరైన విద్యార్థుల హాజరు శాతం తక్కువగానే ఉన్నప్పటికీ వచ్చిన విద్యార్థు లందరికీ పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు(యూనిఫాం)లను అందజేసినట్లు తెలిపారు. మండలంలోని రాజుపేట, కమలాపురం అంబేద్కర్ నగర్ ఎంపీ యూపీఎస్ లోని ఒకటి నుండి ఐదో తరగతి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులను పంపిణీ చేసినట్లు రాజేష్ కుమార్ తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇ.శారద, ఉపాధ్యాయురాలు సుమలత పాల్గొన్నారు.

ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న ప్రభుత్వం

వచ్చే అన్ని ఎన్నికల్లో గెలిచేది కాంగ్రెస్ పార్టీనే..
భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు



నవతెలంగాణ-భూపాలపల్లి

దశాబ్ది ఉత్సవాల పేరిట ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తోందని, వచ్చే అన్ని ఎన్నికల్లో గెలిచి రాష్ట్రంలో, దేశంలో అధికారం చేపట్టేది కాంగ్రెస్ పార్టీనేనని టీపీసీసీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణ రావు ధీమా వ్యక్తం చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భూపాలపల్లి రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంకరి రామచంద్రయ్య అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డితో కలిసి గండ్ర సత్య నారాయణరావు పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ వచ్చే అన్ని ఎన్నికల్లో గెలిచి అధికారాన్ని కైవసం చేసుకుంటుందని అన్నారు. అందుకు ఇటీవల విడుదలైన కర్ణాటక ఫలితాలే నిదర్శనమని అన్నారు. కర్ణాటక ఎన్నికల ఫలితాలతో రాబో యే రోజుల్లో ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు ఉంటాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కల్వ కుంట్ల కుటుంబం మాత్రమే బాగుపడిందన్నారు. ఇచ్చిన హా మీలను అమలుపరచడంలో పూర్తిగా విఫలం చెందిందని దుయ్యబట్టారు. రైతు రుణమాఫీ, డబుల్ బెడ్‌రూం ఇళ్లు, దళితులకు మూడు ఎకరాల భూ పంపిణీ, నిరుద్యోగ భతి వంటి అనేక హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేశార న్నారు. జోడో యాత్ర ద్వారా రాహుల్ గాంధీ ప్రజల్లో ఉత్సా హం నింపారని చెప్పారు. రాహుల్ గాంధీ జూడో యాత్రతో దేశంలో మార్పు మొదలైందని పేర్కొన్నారు. కేసీఆర్ ముఖ్య మంత్రిగా ఉండి తొమ్మిదిన్నరేళ్ళ పాలనలో ఏ ఒక్క వర్గమూ సంతోషంగా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏం ప్రగతి సాధించారని దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి అధి కారం చేపట్టేందుకు కషి చేయాలని జీఎస్సార్ దిశా నిర్దేశనం చేశారు. ఈ సమావేశంలో టీపీసీసీ సభ్యులు చల్లూరి మధు, స్టేట్ ఓబీసీ కో ఆర్డినేటర్ ఓరంగంటి శంకర్ గౌడ్, ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్, పట్టణ కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామినేని రవీందర్, అంబాల శ్రీనివాస్, పిప్పాల రాజేందర్, రేగొండ మండల మాజీ ఎంపీపీ మండల తిరుపతి గౌడ్, ఎస్. ఎం కొత్తపల్లి గ్రామ సర్పంచ్ పెరుమాండ్ల రఘు, ఆత్మకూరు(హన్మకొండ) మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ రమేష్ లతో పాటు రూరల్ మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రెసిడెంట్లు, తాజా, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు, ఉప సర్పంచ్ లు, నాయకులు, యూత్ కాంగ్రెస్, వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బాలకార్మిక వ్యవస్థను ప్రోత్సహిస్తే చర్యలు తప్పవు

సీనియ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి మాధవి



నవతెలంగాణ-ములుగు

బాలకార్మిక వ్యవస్థను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తప్పవని సమాజంలో చట్టాలపై అవగాహన కల్పిం చడానికే న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నామని సీని య సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి మాధవి అన్నారు. సోమవారం ములుగు జిల్లా కేంద్రం లోని ఎస్ఎసి కార్యాలయ సమావేశ మందిరంలో ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం, కార్మిక శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం సమన్వయంతో ఎస్ఎసి లో శిక్షణ పొం దుతున్న మహిళలకు బాల కార్మిక నిషేధం, క్రమబద్ధీకరణ చట్టం - 2016పై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. జిల్లా సహాయ కార్మిక అధికారి వి వినోద అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి టి మాధవి హాజరై మాట్లాడారు. జిల్లాలో మారుమూల ప్రాంతాలు అధికంగా ఉన్నందున బాల కార్మిక వ్యవస్థ నిషేధానికి అధిక స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉందన్నారు. బాలల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వాలు ఎన్నో చట్టాలు చేస్తున్నాయని క్షేత్రస్థాయిలో సరైన అవగాహన లేకుంటే పిల్లలు వారి చట్టపరమైన ప్రయో జనాలను, హక్కులను కోల్పోయే ప్రమాదం ఉందని అన్నా రు. తల్లిదండ్రులు కూడా ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు ఉన్న తమ పిల్లలను ఆర్థిక వనరులుగా కాకుండా దేశ అభివద్ధికి భవిష్యత్తు వారసులుగా చూడాలని కోరారు. బాల్య వివా హాలు, బాలలపై శారీరక,మానసిక, లైంగిక హింసకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని తెలిపారు. జిల్లా సహాయ కార్మిక అధికారి వినోద మాట్లాడుతూ కార్మిక శాఖ ద్వారా బాల కార్మిక వ్యవస్థ నిషేధానికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. కార్మికులు, వారి కుటుంబాల ఆరోగ్యం, సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. అనంత రం జిల్లా సంక్షేమాధికారిణి ఈపి ప్రేమలత మాట్లాడుతూ జిల్లాలో మహిళాభివద్ధి, శిశు సంక్షేమ శాఖ తరపున జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ నిషేధానికి సంవత్సరానికి 2 పర్యా యాలు ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ పేరు మీద సంవత్సరానికి 2 సార్లు ప్రత్యేక డ్రైవ్ చేపట్టి బాల కార్మికులను ప్రత్యేకంగా గుర్తించి ఆ పిల్లలను తిరిగి బడుల్లో చేర్పించడం జరుగుతుందని వివరించారు. జిల్లాలో ముఖ్యంగా మిర్చి తోటల్లో ఛత్తీస్‌గఢ్ నుండి అధిక సంఖ్యలో బాల కార్మికులు వస్తుండగా మూడు సంవత్సరాలనుండి జిల్లా బాలల పరి రక్షణ విభాగం ఆధ్వర్యంలో రైతులకు చేపట్టిన అవగాహన కార్యక్రమాల ఫలితంగా ఈ సంఖ్య చాలావరకు తగ్గిందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మేకల మహేందర్, న్యాయవాదులు ఎమ్. వినయ్ కుమార్, ఓ రాజేందర్ జిల్లా బాలల పరిరక్షణ విభాగము సిబ్బంది ప్రొటెక్షన్ ఆఫీసర్లు కష్ణవేణి, హరికష్ణ, సంజీవ, కార్మిక శాఖ అధికారులు, జిల్లా బాలల పరిరక్షణ విభాగము స్వర్ణలత,ఎస్ఎ సి సిబ్బంది, శిక్షణ పొందుతున్న మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సదరు వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి : ఆదివాసీ నాయకపోడ్ సేవా సంఘం

నవతెలంగాణ-మహదేవపూర్

మోసపూరిత కులధ్రువీకరణపత్రంతో ప్రభుత్వ సదుపా యాలు పొందుతున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఆది వాసి నాయక్ పోడ్ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు గొట్టం భూమయ్య, కార్యదర్శి బెల్లంకొండ పోచయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు మండలంలోని సూరారం గ్రామంలో మామిడాల శారద నకిలీ ఎస్టి దవీకరణ పత్రం పొంది ప్రభుత్వం ద్వారా మంజూ రైన రేషన్ దుకాణంతోపాటు పోడు భూములకు పట్టా పొం దడంతో అసలైన ఎస్టిలకు అన్యాయం జరుగుతుందని అన్నారు. మున్నూరు కాపు బీసీ కులానికి సంబంధించిన



వ్యక్తి మహదేవపూర్ తాసిల్దార్ కార్యాలయం నుండి ఎస్టీకి చెందినట్లు మోసపూరిత ధ్రువీకరణ పత్రం పొందారని ఆరో పించారు. అదే సర్టిఫికెట్‌తో 15 సంవత్సరాలుగా ప్రభుత్వ సదుపాయాలు పొందుతూ అసలైన వారికి అన్యాయం చేస్తు న్నారన్నారు. వెంటనే అధికారులు విచారణ జరిపి ధ్రువీకరణ పత్రాన్ని రద్దుచేసి రేషన్ దుకాణంతో పాటు పొందిన ప్రభుత్వ సదుపాయాలను రికవరీ చేయాలన్నారు. నకిలీ కుల ధ్రుకరణ పత్రం జారీ చేసిన అధికారులపై,సర్టిఫికెట్ పొందిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ విషయం పై వెంటనే ఏటూరునాగారం ఐటీడీఏ పీఓ, జిల్లా కలెక్టర్, భూపాలపల్లి ఆర్డీవో, మహదేవపూర్ తహసీల్దార్ స్పందించి చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు బీసుల లక్ష్మయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు సుంకరి మల్లేష్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.






డివైఎఫ్‌ఐ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-గణపురం

డీవైఎఫ్ఐ గణపురం మండల నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్ తెలిపారు. మండల కేంద్రంలో డివైఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్ హాజరై మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్ష కార్యదర్శులు భగత్ సింగ్ చేగువేరా స్ఫూర్తితో యువజనుల సమస్యల మీద పోరాటాలు నిర్వహించాలని తెలిపారు. మం డల అధ్యక్షులుగా పేరక సునీల్, కార్యదర్శిగా గడ్డం కవిత. మండల సహాయ కార్యదర్శిలుగా స్వాతి, రజిత. ఉపాధ్యక్షు లుగా స్రవంతి, సోషల్ మీడియా ఇన్‌చార్జి జంపుల రాజేష్ మండల కమిటీ సభ్యులుగా లావణ్య, మల్లేష్‌ను ఎన్నుకు న్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు యండి హకీంతోపాటు తదితరులు పాల్గొన్నారు.



బాలింతలకు,శిశువులకు పౌష్టికాహారం పంపిణీ

నవతెలంగాణ-మహదేవపూర్

మండల కేంద్రంలో ఐదవ అంగన్వాడీ కేంద్రాల్లో సోమవారం సర్పంచ్ శ్రీపతిబాపు బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. పౌష్టికాహారంగా కోడిగుడ్లు, రాగి లడ్డులు, బాలలకు బాలామృతం అందజేశారు. పోషక విలువలతో కూడిన సంపూర్ణ ఆహారం తీసుకోవాలని, పౌష్టికాహారం లోపం అధికమించినప్పుడే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఆకుకూరలు, చిరుధాన్యాలు, పండ్లు తీసుకునే ఆహా రంలో ఉండాలని అన్నారు. నాణ్యమైన విద్య ప్రీ స్కూల్ ద్వారా సాధ్యమవుతుందని, ఆట,పాట లతో పిల్లలు ఉల్లాసంగా చదువు నేర్చుకోవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సత్య వాణి, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

అంకన్నగూడెం బస్సు సర్వీసులు పునరుద్ధరించాలి

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ధర్నా



నవతెలంగాణ - ములుగు

ఏజెన్సీ ఏరియాలో రద్దు చేసిన అంకన్నగూడెం బస్సు సర్వీసులను అన్నింటిని పాత పద్ధతిలో నడిపించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించి ఆర్టీసీ డ్రైవర్ ద్వారా డిఎంకు వినతి పత్రం అందించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా సీపీఐ(ఎం) ఏజెన్సీ నాయకులు గుండెబోయిన రవిగౌడ్, గుట్ట మీది ముసలయ్య ఆలయ ప్రచార కార్యదర్శి గుండమీది వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ 20 రోజుల క్రితం ప్రయివేట్ బస్సును రద్దు చేయడం జరిగిందని, అంతకు ముందు స్పెషల్ ఆఫ్ బస్సు ను కూడ రద్దు చేయడంతో కేవలం నైట్ అల్ట్ బస్సు సా యంత్రం 4 ట్రిప్పులు ఉదయం 2 ట్రిప్పులు మాత్రమే నడు స్తున్నాయని అన్నారు. తప్పని సరి పరిస్థితుల్లో ప్రయివేట్ వాహనాల్లో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణం చేస్తున్నారని అన్నారు. ఈ బస్సు 8 గ్రామాల పంచాయతీ ల పరిధి 13 గ్రామాల ప్రజలు రోజు ములుగు జిల్లా కేంద్రం కు వివిధ పనులనిమిత్తం పోతున్నారని అన్నారు. పాఠశాల లు, వ్యవసాయపనులు ప్రారంభమయ్యాయని, ప్రజల బాధలు అర్థం చేసుకొని అన్నిబస్సు సర్వీసలను పాత పద్ధతిలో నడిపించాలని కోరారు. ఇప్పటికైనా బస్సులు నడిపించక పోతే ములుగు బస్టాండ్ ముందు ప్రజలతో ధర్నా కార్యక్ర మం చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయిని గూడెం సర్పంచ్ పిడబోయిన స్వామి, ఉపసర్పంచ్ తవిటి విజయ,తవిటి లక్ష్మి, వజ్జ పద్మ, నగేష్, వజ్జ సాంబయ్య, బొల్లెని రఘుపతి రావు, అంకుష్, బాగే సతీష్, కల్తీ సమ్మయ్య, తవిటి పాపయ్య, గడ్డం పరుశరామ్,దబగట్ల సాంబయ్య, రాజు,వజ్జ రంజిత్, తవిటి ఐస్, తంగేళ్ల పల్లి విక్రమ్ తో పాటు 50 మంది ప్రయాణికులు పాల్గొన్నారు.

టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టియుడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా నూతన కార్యవర్గాన్ని తెంజు, చిన్న పత్రికల సంఘంను ఐజేయు జాతీయ కౌన్సిల్ మెంబర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాడి పల్లి మధు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా టీయూడబ్ల్యూజే(ఐజేయూ) అధ్యక్ష, కార్యదర్శులు క్యాతం సతీష్‌కుమార్, సామంతుల శ్యామ్ తెలిపారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఘన త మన జర్నలిస్టుకే దక్కుతుందని కొనియాడారు. జర్నలి స్టుల కోసం పోరాటం చేయడం ఐజేయూ కు కొత్తేమి కాదని జిల్లాలో జర్నలిస్టుల సమస్యలపై పోరాటానికి ముందు ఉం టామన్నారు. మమ్మల్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్న జయశంకర్ భూపాలపల్లి జిల్లా టి యు డబ్ల్యు జే (ఐజేయు) జర్నలిస్టు మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు.





నూతన జిల్లా కమిటీ...

అధ్యక్షుడుగా క్యాతం సతీష్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా సామంతుల శ్యామ్, కోశాధికారిగా చింతల కుమార్‌యాదవ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సామల శ్రీనివాస్, లతోపాటు టెంజు జిల్లా కమిటీతో పాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా కోశాధికారిగా కుమార్‌యాదవ్



నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ టీయూడబ్ల్యూజే (ఐజేయూ) యూనియన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోశాధికారిగా రెండవసారి మండల కేంద్రమైన తాడిచెర్లకు చెందిన చింతల కుమార్ యాదవ్ ఏకగ్రీవంగా నియామకం చేసినట్లుగా జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్,ప్రధాన కార్యదర్శి సామంతుల శ్యామ్ సోమవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన జాతీయ కౌన్సిల్ మెంబర్ దాసరి కష్ణరెడ్డి,రాష్ట్ర కార్యదర్శి గాడిపెల్లి మధు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సామల శ్రీనివాస్, జిల్లా అధ్యక్ష,కార్యదర్శితో పాటు అన్ని మండలాల కమిటీ జర్నలిస్టు మిత్రులకు కుమార్ యాదవ్ ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.జర్నలిస్టుల సమస్యలు, హక్కుల సాధనపై తనవంతుగా పోరాటం చేస్తానని చెప్పారు.



2కే రన్‌లో సత్తా చాటిన పలిమెల యువకులు

నవతెలంగాణ పలిమెల

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 20 రోజుల దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం భూపాలపల్లి జిల్లా పోలీస్ అధ్వర్యంలో 2కే రన్ నిర్వహించారు. మండలం నుండి దాదాపు40 మంది యువకులు, విద్యార్థులు క్రీడాకారులు పాల్గొని వి జేతలుగా నిలిచారు. భూపాలపల్లి జిల్లా పోలీసులు నిర్వహించిన ఎస్పీ, డీఎస్పీలు సీఐలు ఎస్సైలు, కానిస్టే బుల్స్, కలెక్టర్ భవేష్ మిశ్రా, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి పాల్గొని విజేతలుగా నిలిచిన ఐదుగురికి నగదు బహుమతులు, మిగతా వారికి మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసినందుకు మండల యువత, విద్యార్థులకు, పలువురిని ఎస్ఐ అరుణ్ కుమార్ అభినదించారు.

దేవాలయానికి విరాళం

నవతెలంగాణ-గణపురం

శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయానికి అభివృద్ధిలో భాగంగా సోమవారం మోతుకూరి ప్రశాంత్ 5000 రూపాయలు, మార్క ప్రేమ్ కిషోర్ 5000 రూపా యలు, నిమ్మ సురేందర్ 5000 రూపాయలు ఆలయ కమిటీ కి అందజేసినట్లు చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్‌గౌడ్ తెలిపారు.



ఉత్సవ మూర్తుల ప్రదక్షణ కార్యక్రమం

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం కాళేశ్వరం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి ఆదేశాల మేరకు సోమవారం ఆలయ ప్రాంగణం ప్రాకారం చుట్టూ ఉత్సవ మూర్తుల ప్రదక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు గ్రామస్తులు భక్తులు అర్చక సిబ్బంది పాల్గొనడం జరిగినది

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ- కాటారం

కాటారం మండలం చింతకాని గ్రామానికి చెందిన బాల్కొండ బానయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. వారి నివాసానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారం పిఎస్ఎస్ చైర్మన్ చల్ల నారాయ ణరెడ్డి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందజే శారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి, డోలి ఆర్జయ్యా, బోడ తిరుపతి, రాజయ్య సమ్మయ్య, శ్రావణ్, కుమార్, సురేష్, శేఖర్, నాగరాజు తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో రాగి లడ్డు పంపిణీ

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని సూరారం, మహదేవపూర్ పలుగుల, అంగనవాడి కేంద్రాల్లో సోమవారం గర్భిణులకు, బాలింతలకు, పిల్లలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసిన రాగి లడ్డు, కోడిగుడ్లు రక్తహీనత ఉన్నవారికి పంపిణీ చేశారు. మహదేవపూర్‌లోని అంగన్‌వాడీ కేంద్రాలు-1, 2,5,6లో ఎంపీపీ రాణి బాయ్, సర్పంచ్ శ్రీపతి బాబు, అంగన్‌వాడీ టీచర్లు నాగ లత, పర్జన, శోభ, సత్యవాణి, సూరారం అంగన్వాడి కేంద్రాల్లో సర్పంచి నాగుల లక్ష్మారెడ్డి, ఉపసర్పంచి రమేష్ రెడ్డి, అంగన్వాడి టీచర్లు శోభ, శాంత సంతోషి, చంద్రకళ, పలుగుల అంగన్వాడి కేంద్రంలో సర్పంచి మానం లక్ష్మయ్య, వార్డ్ మెంబర్లు, టీచర్ సుశీల, అంగన్వాడి టీచర్లు మహేశ్వరి శైలజ బాలింతలు, గర్భిణిలు, పిల్లలు పాల్గొన్నారు.



పల్లె ప్రగతి ముందస్తు ఏర్పాట్లు పరిశీలన



నవతెలంగాణ-నల్లబెల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గ్రామాలలో నిర్వహించే పల్లెప్రగతి దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తుగా సోమవారం నల్లబెల్లి, మామిండ్లవీరయ్యపల్లి, గోవిందాపురం గ్రామ పంచాయతీల్లో పనులను, రికార్డులను ఆకస్మికంగా పరిశీలించిన రాష్ట్ర స్థాయి కో-ఆర్డినేటింగ్ అధికారి శ్రీదేవి. గ్రామపంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించి సంతప్తి వ్యక్తం చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండలపంచాయతీ అధికారి కూచన ప్రకాష్, పంచాయతీ కార్యదర్శులు ధర్మేందర్, సుధాకర్, శాంత, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

14 నుండి ఎస్ఎస్సీ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు

వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి

నవతెలంగాణ-వరంగల్

జిల్లాలోని పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు ఈనెల 14 నుండి 20 వరకు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్షలు నిర్వహిస్తామని వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి ఒక్క ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పరీక్షలకు 10 24 మంది హాజరుకానున్నారు. వరంగల్ పట్టణంలో ప్రభుత్వ పాఠశాల శంభు నిపేట, ప్రభుత్వ పాఠశాల నరేంద్ర నగర్ కాశిబుగ్గ, ప్రభుత్వ పాఠశాల ఏ బీ కిల వరంగల్ లో మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. సమస్త యాజమాన్యాలు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానో పాధ్యాయులు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రు లు సకాలంలో పిల్లలను పరీక్ష కేంద్రాలకు పంపించాలని, పరీక్షా కేంద్రాల మరింత సమాచారం కోసం 8919974866 ను సంప్రించవచ్చు అని తెలిపారు.

2 కేఎం పరుగు పందెం విజయవంతం : కలెక్టర్ ప్రావీణ్య







నవతెలంగాణ-వరంగల్

దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని వరంగల్ పోచమ్మ మైదాన్‌నుంచి నూతన కలెక్టర్ కార్యాలయం వరకు 2 కిలోమీటర్ల పరుగు పందెంఘనంగా నిర్వహించారని వరంగల్ జిల్లా కలెక్టర్ పీ. ప్రావీణ్య అన్నారు. నియోజకవర్గంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణరన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జెండా ఊపి బెలూన్స్‌ను గాలిలో వదిలి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో మూడు నియోజకవర్గాల పరిధిలో తెలంగాణరన్ కార్యక్రమం విజయవంతమైనదని అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలో తెలంగాణ రన్ కార్యక్రమానికి అందరిని సమన్వయం చేసుకొని ఇంతఘనంగా ఏర్పాటు చేసినందుకు పోలీస్ శాఖను అభినందించారు. 9 ఏళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథకాల పనితీరు ప్రజలకు ఆదర్శనీయమన్నారు. ఈ రన్ కార్యక్రమంకూడా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, శాంతిభద్రతలు సూచనగా నిలుస్తుందన్నారు. అజంజా మిల్స్ గ్రౌండ్‌లో తెలంగాణ రన్‌పై అదనపుకలెక్టర్ అశ్వినీ తానాజీ వాకాడే, ఆర్డీవో మహేందర్‌జీ, పోలీస్ శాఖ, యువత, వాకర్స్ అసోసియేషన్, ప్రజాప్ర తినిధులు పరుగు పందెంలో గెలుపొందిన వారిని జ్ఞాపికలతో సత్కరించారు.

రాష్ట్రంలో పోలీస్ సేవలు ఆదర్శం : ఎమ్మెల్యే చల్లా

పరకాల : తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిదేళ్ల పాలనలో పోలీస్ శాఖ సేవలు ఎంతో ఆదర్శమని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. సోమవారం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోలీస్ శాఖ ఆదేశానుసారం పట్టణంలోని స్థానిక ఏసీబీ కార్యాలయం 2కే రన్ కార్యక్రమాన్ని ఏసిపి శివరామయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2కెరన్ ప్రారంభించి జెండా ఊపి పరుగు పందెం ప్రారంభించారు. ఈ పరుగు పందెంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి స్థానిక ఏసిపి కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ మీదుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానం వరకు పరుగుపందెంలో పాల్గొన్నారు. అనంతరం సిఐ పుల్యాలకిషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ప్రజలకు పోలీస్ శాఖ వారు ఉత్తమమైన సేవ అందిస్తున్నారని అన్నారు.

దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సౌకర్యాలను పోలీసువారికి అందిస్తున్న రాష్ట్రం ఒక తెలంగాణ మాత్రమేనని పేర్కొన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సామాజిక సేవలో పాల్గొన్న విధంగా పోలీసు వారు ప్రజా సేవలో మమేకమై ఉండటం ఎంతో ఆదర్శమని అన్నారు. నేటి యువత ఉన్నత స్థానంలో నిలబడాలన్నా, ఉద్యోగాలు సాధించాలన్నా పోలీసు వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం పరుగుపందంలో గెలుపొందిన యువతకు నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. టూ కే రన్ పరుగు పందెంలో పాల్గొన్న యువతకు 1000 టీ షర్ట్స్ అందించిన డీజీ యోధ వ్యవస్థాపకులు కొక్కిరాల రాకేష్‌రావును ఈ సందర్భంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రామునాయక్ ,తాసిల్దార్ జగన్మోహన్‌రెడ్డి, స్థానిక మున్సిపల్ వైస్‌చైర్మన్ జయపాల్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సారంగపాణి, మున్సిపల్ కమిషనర్ శేషు , ఎంపీడీవో, దళిత బంధు కోఆర్డినేటర్ సోదా రామకృష్ణ, డిజి యోధ వ్యవస్థాపకులు కొక్కిరాల రాకేష్‌రావు, నియోజకవర్గంలోని అన్ని మండలాల అధికారులు,నాయకులు,కార్యకర్తలు, యువత తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల ఆధ్వర్యంలో...

నర్సంపేట : పట్టణంలో సోమవారం పోలీసుల ఆధ్వర్యంలో 2కే రన్ నిర్వహించారు. తెలంగాణ అమరవీరుల స్తూపం నుంచి అంబేద్కర్‌సెంటర్ వరకు 2కే రన్ సాగింది. పలువురి యువకులకు, విద్యార్థులకు మెమోంటోలను అందజేశారు. ఏసీపీ సంపత్‌రావు, సీఐ పులి రమేష్, సూర్యప్రకాష్, సబ్ డివిజన్ పరిధిలోని సీఐ, ఎస్ఐలు హాజరైయ్యారు.ఈ సందర్భంగా ఏసీపీ సంపత్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పోలీసుల సేవలు విస్తరించబడ్డాయన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో కేసుల ధర్యాప్తులు చేసి సత్వర సేలను అందిస్తున్నామని తెలిపారు. పోలీసులకు ప్రజలు మరింత సహకారం అందించాలన్నారు.

కాశిబుగ్గ : తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన 2కే రన్ పోటీలలో బాలాజీ నగర్ వాసులు సత్తా చాటారు. ఏనుమాముల పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలాజీ నగర్ కు బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పత్రి సుభాష్ టీంకు చెందిన చెందిన గంధం గణేష్, కొండపల్లి రవికుమార్‌లు విజేతలుగా నిలిచారు. గెలుపొందిన విజేతలకు ఏనుమాముల సిఐ మహేందర్, ఎస్సై శ్రీకాంత్‌లు అభినందించి, నగదు బహుమతితోపాటు గోల్డ్ మెడల్ అందించారు.

ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

జీడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా



నవతెలంగాణ-వరంగల్

ప్రజా సమస్యలను సత్వరమేపరిష్కరించాలని జీడబ్ల్యుఎంసీ కమిషనర్ షేక్‌రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్ ప్రజలనుండి వినతులను స్వీకరించి కొన్ని సమస్యల ను అక్కడికక్కడే పరిష్కరించి, మరికొన్ని సమస్యల పరిష్కారార్థమై ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇటీవల ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులలో 208 ఫిర్యాదులు పరిష్కరించామని, మిగతా ఫిర్యాదులను కూడా వేగవంతంగా పరిష్కరించి జవాబుదారిగా నిలవాలని అధికారులకు సూచించారు. కొన్ని వినతులు 55 ఆ డివిజన్ మహబుబియముస్లింకాలనీలో డ్రైనేజ్, సీసీ రోడ్లు కరెంట్ స్తంభాలు వేయాలని, 14వ డివిజన్ సాయిగణేష్ నగర్‌లో తాగునీటి సమస్య పరిష్కారించలని, 14వ డివిజన్ మణికంఠ కాలనీలో సీసీరోడ్లు వేయాలని పలువురు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ ప్రణాళిక విభాగం 35, నీటి సరఫరా 4, హెల్త్, సానిటేషన్ 5, ఇంజనీరింగ్ 20, రెవెన్యూ (ప్రాపర్టీటాక్స్)8 మొత్తం 72, ఫిర్యా దులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు రవీందర్ యాదవ్, అనిసుర్‌రషీద్, ఎస్ఈ కృష్ణరావు, ప్రవీణ్‌చంద్ర, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, సీహెచ్ఓ శ్రీనివాసరావు, ఆర్ఎఫ్ఓ పాపయ్య, సిటీ ప్లానర్ వెంకన్న, బయాలజిస్ట్ మాధవరెడ్డి, డిప్యూటీ కమిషనర్ జోనా,ఎంహెచ్ ఓ జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

సాఫ్ట్‌బాల్ విజేత నరసింహకు అభినందనలు



నవతెలంగాణ-కాశిబుగ్గ

ఏపీలోని అనంతపురంలో ఇటీవల జరిగిన జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో 14వ డివిజన్ సుందరయ్యనగర్ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థిరచ్చ నరసింహ బ్రాంజ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో రచ్చ నరసింహను హెచ్ఎం వెంకటేశ్వర్‌రెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ కొంగర సుదర్శన్, పీఈటి అశోక్‌బాబు, ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ సందర్భంగా ఎస్ఎంసీ చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చదువులో, క్రీడలలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ఫలితాలు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

ఈవీఎం, వీవీపాట్‌లను క్షుణ్ణంగా చెక్‌చేయాలి



నవతెలంగాణ-వరంగల్

ఏనుమాముల మార్కెట్ లో సోమవారం నుండి 23 వరకు జరిగే ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెకింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ ఈసీఐఎల్ కంపెనీకి చెందిన ఇంజనీర్లు చేస్తున్న చెకింగ్ ప్రక్రియ అన్నీ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జరగాలన్నారు. తప్పకుండ వారందరు హాజరయ్యేలా చూడాలని ఎలక్షన్‌సెల్ అధికారులకు కలెక్టర్ తెలిపారు. చెకింగ్ ప్రక్రియ లైవ్ రికార్డింగ్ అవుతుందని ప్రతీ బటన్ వర్కింగ్‌లో ఉందాలేదా అని, అలాగే సింబల్ లోడింగ్ చేసేట ప్పుడు ఏమైనా ఇబ్బందులు ఎదరవుతు న్నాయా అనే తదితర అంశాలపైన పక్కాగా ఈవీఎం ఫస్ట్ లెవెల్ చెకింగ్ జరగాలని తెలిపారు.1384 బ్యాలెట్ యూనిట్ లు, 1081 కంట్రోల్ యూనిట్లు, 1168 వీవీపాట్‌లను ఈనెల 23 వరకు ఈసీఐఎం కంపెనీ ఇంజనీర్లు చెక్ చేయనున్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు శ్రీవాత్స, అశ్విని తానాజీ వాకాడే, ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ సుభాన్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలి : డీఈవో



నవతెలంగాణ-కాజీపేట

విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యనందించాలని డీఈవో అబ్దుల్‌హై అన్నారు. 2023 విద్యా సంవత్సరం మొదటి రోజు మడికొండ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను డీఈవో అబ్దుల్ హై సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవులు అనంతరం పాఠశాలలు ప్రారంభం అవ్వడంతో మొదటి రోజు పాఠశాలను సందర్శించడం జరిగిందని, హెచ్ఎంలకు పలుసూచనలు జారీ చేశారు. మొదటి రోజు విద్యార్థులకు అందుబాటులో ఉన్నపుస్తకాలు దుస్తులు అందజేయాలన్నారు.ఎం డల తీవ్రత ఎక్కువగా ఉన్న దృష్ట్యా విద్యార్థుల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని ఓఆర్ఎస్ ప్యాకెట్లతోసహా హెల్త్‌కిట్టు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. తరగతి గదులలో గాలి వెలుతురు ఎక్కువగా ఉండేవిధంగా ఫ్యాన్లు అమర్చుకోని, నిరం తర విద్యుత్తు సరఫరా జరగాలన్నారు.మున్సిపాలిటీ సిబ్బందితో పాఠశాల మరుగుదొడ్లు శుభ్రం చేయించాలని, నిరంతర నీటిసరఫరా ఉండేలన్నారు. బడిబాట కార్యక్రమంలో అడ్మిషన్ తీసుకున్న విద్యార్థుల ఆధార్‌కార్డులు సేకరించాలన్నారు. మధ్యాహ్న భోజనం వండే ఏజెన్సీ మహిళలతో మాట్లాడుతూ ఇటీవల కొత్తగా విడుదల చేసిన మెనూ తప్పకుండా అమలు చేయాలని, పరిశుభ్రమైన వేడివేడి ఆహారాన్ని విద్యార్థులకు అందజేయాలన్నారు. త్వరలోనే విద్యార్థులకు బెల్లం విటమిన్లతో కూడిన రాగిజావను అందజేస్తామన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్యను అందజేయడానికి జిల్లా స్థాయిలో నిరంతరం కృషి చేస్తున్నామన్నారు.

ఈ విద్యా సంవత్సరం రాష్ట్రస్థాయిలో హనుమకొండ జిల్లా అగ్రస్థానంలో నిలపడానికి తనతోపాటు ప్రతీఉపాధ్యాయుడు నిరంతరం కష్టపడాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సంధ్యారాణి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డి, సిఆర్పి రేణుక ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామాలే ఉద్యమ కేంద్రాలుగా మారాలి

ఎంఎస్‌పీ తూర్పు కోఆర్డినేటర్ ఈర్ల కుమార్



నవతెలంగాణ-కాశిబుగ్గ

ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల కమిటీలు ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ఆమోదింప చేసే విధంగా గ్రామాలనే ఉద్యమ కేంద్రాలుగా చేసుకొని పోరాడాలని మహాజన సోషలిస్టు పార్టీ వరంగల్ తూర్పు కోఆర్డినేటర్ ఈర్ల కుమార్ మాదిగ పిలుపునిచ్చారు. మిషన్ 50 డేస్ గో టు కాలనీ కార్యక్రమంలో భాగంగా సోమవారం గంగారపు మల్లన్న ఆధ్వర్యంలో 19వ డివిజన్ గాంధీనగర్‌లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఈర్ల కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడిపెంచి ఎస్సీ వర్గీకరణ సాధించేందుకు బస్తీలు, కాలనీలు ఉద్యమ కేంద్రాలుగా చేసుకొని పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ఎంఎస్ఎఫ్ నూతన కమిటీలను నియమించారు. ఎమ్మార్పీఎస్ నూతన అధ్యక్ష, కార్యదర్శులు బొల్లెపల్లి వెంకటేష్, తప్పట్ల నవీన్, అధికార ప్రతినిధిగా బొర్ర అజయ్, ఉపాధ్యక్షునిగా చింత రాకేష్, కార్యదర్శిగా చింత రమేష్ లను ఎన్నుకున్నారు. ఎంఎస్పి నూతన అధ్యక్ష కార్యదర్శులుగా ముత్యాల రవి, బొర్ర యాకన్న అధికార ప్రతినిధిగా పులిఅంజన్న, ఉపాధ్య క్షులుగా కొమ్ము రాజు, ఆరూరి సాంబన్న, కార్యదర్శులుగా వశపాక భద్రయ్య, సారంగపాణి, దాసు, చందర్ లను ఎన్నుకున్నారు. ఎంఎస్ఎఫ్ నూతన అధ్యక్ష కార్యదర్శులుగా బండవినయ్, జలుగం రాకేష్, అధికార ప్రతినిధిగా కవంపల్లి జీవన్, ఉపాధ్యక్షుడిగా సాయివర్ధన్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి వరంగల్ కో ఇన్చార్జ్ గబ్బెటసుధాకర్, మండల కన్వీనర్ గంగారపు మల్లన్న 19వ డివిజన్ ఇంచార్జి కవ్వంపల్లి రవిలు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల్లో విద్యార్థులు చేరేనా..!

నామమాత్రంగా నడుస్తున్న బడిబాట

అంతంత మాత్రంగానే విద్యార్థుల నమోదు



నవతెలంగాణ-వరంగల్

ప్రభుత్వ పాఠశాలలో ఒకప్పుడు విద్యార్థులతో కళకళలాడేది. కానీ నేడు ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి విద్యార్థులు లేక కళాహీనంగా తయారయింది. కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు సంఖ్య తక్కువగా ఉన్నప్పటికీ ప్రతి సబ్జెక్టుకు ఒక ఉపాధ్యాయుడు ఉన్నారు. కానీ అలాంటి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ఉపాధ్యాయులు కొంతమేరకు ఆసక్తి కనబరిచి, పదవ తరగతి విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణ ఆవడంతోపాటు మంచి గ్రేడింగ్ సంపాదించేటట్లు ఉపాధ్యాయులు ప్రయత్నాలు చేసి అప్పటికి తల్లిదండ్రులు మాత్రం ప్రైవేటు పాఠశాలలో తక్కువ గ్రేడు వచ్చిన అప్పటికి విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలకు పంపించడానికి అనాసక్తీ చూపడంతో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించేందుకు కొంత ఆసక్తి కనపడుతున్నారని పలువురు. చర్చించు కుంటున్నారు. ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్యార్థులకు ఒకటే పేపర్ కావడంవల్ల ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కొన్ని రోజులు నేర్పారు. కానీ ప్రైవేట్ పాఠశాలల్లో ప్రతి సబ్జెక్టుపై ఒక్కపేపర్ పరీక్ష నిర్వహించే విధానంపై కొంతమేరకు ఉపాధ్యాయులకే అవగాహనలేని సందర్భం ఉండటం వల్ల ప్రైవేట్ పాఠశాలల్లోని విద్యార్థులు ఉత్తీర్ణత శాతం తగ్గిందని అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయులకు ముందస్తు సమాచారంతో విద్యార్థుల తర్ఫీదుకు ప్రత్యేక శ్రద్ధతోచేయడం వల్ల సుమారుగా చాలామంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని సమాచారం ఉంది.ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించినప్ప టికీ ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులను పంపించాలంటే విద్యార్థుల తల్లిదండ్రు లు కొంతమేరకు అనాసక్తి చూపుతున్నారు. తక్కువ గ్రేడు వచ్చిన ప్రైవేటు పాఠశాలల్లో పిల్లలను పంపించడానికి తల్లిదం డ్రులు తహతహలాడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలికమైన వసతులు లేకపోవడం అదేవిధంగా ప్రభుత్వ పంతులు విద్యార్థులకు విద్యను బోధించే క్రమంలోచాలామంది ఉపాధ్యాయులు పట్టి పట్టినట్లుగా బోధిస్తున్నారని అందువల్లనే విద్యార్థులలో అభద్రతాభావం ఏర్పడి ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లాలంటే విద్యార్థులు కొంత ఆసక్తి కనపరచడం లేదని పలువురు గుసగుసలాడుకుంటున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను పెంచేందుకు మధ్యాహ్నం మీల్స్ పుస్తకాలు నోట్ బుక్స్ ఏకరూప దుస్తులు ఉచితంగా అందించేం దుకు ప్రభుత్వం చర్యలు చేపడుతున్నప్పటికీ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినిలకు రక్తహీనత క్రమంగా పెరుగుతుంది. ప్రభుత్వం నుండి నిధులు మేరకు ఆలస్యమైనప్పటికీ విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో సరైన మెనూ ప్రకారం భోజనం కూరలు పెట్టకపోవడం వల్లనే విద్యార్థినీల్లో రక్తహీనత గణనీయంగా పెరిగినట్లు సమాచారం. ఎందుకు కారణం ప్రభుత్వం నిధులు వెచ్చించి ప్రభుత్వ బడులను బలోపేతం చేయడానికి ఎన్నోవినూత్న కార్యక్రమాలు చేపట్టినప్పటికీ క్షేత్రస్థాయిలో ప్రభుత్వం ఆశించిన రీతిగా జరగడం లేదని అందువల్లనే ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థులు గణనీయంగా తగ్గుముఖం పడుతుందన్నట్లు చర్చించుకుంటున్నారు.

కేసీఆర్,ఎర్రబెల్లి, ఆరూరి చిత్రపటాలకు పాలాభిషేకం



నవతెలంగాణ-పర్వతగిరి

పర్వతగిరి పంచాయతీ అవరణలో సోమవారం వికలాంగుల సంఘం మండల అధ్యక్షుడు బర్ల బాబు ఆధ్వర్యంలో సిఎం కేసీఆర్,మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యే అరూరిరమేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వరరావు, ఉపసర్పంచ్ రంగు జనార్ధన్,ఎంపిటిసి మాడుగుల రాజు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రంగు కుమార్,సర్పంచ్ బానోత్ వెకన్న, జిల్లా రవిందర్, చింతపట్ల వెంకన్న, కుమారస్వామి, రాజు, శ్రీనివాస్, విరస్వామిలు పాల్గొన్నారు.

పేదల అక్రమ అరెస్టులు దారుణం : సీపీఎం



నవతెలంగాణ-మట్టెవాడ

ప్రభుత్వ భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ కోట్లు గడిస్తున్న వారిని అరెస్టు చేయకుండా ఇల్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకుంటే వారిని పోలీసులు అరెస్టు చేయడం అత్యంత దారుణం అని సీపీఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు బాబు అన్నారు. ఉర్సు శాయంపేట శివారులోని ప్రభుత్వ భూముల్లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకున్న పేదవారిని మట్టేవాడ సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఒక న్యాయం పెద్దలకు ఒక న్యాయం ఉందని ప్రజలకు చెందాల్సిన ప్రభుత్వ భూమిని రియల్‌ఎస్టేట్ వ్యాపారాలు దర్జాగా కబ్జాచేసి అమ్ముతున్నా తహశీల్దార్‌లు పట్టించుకోవడం లేదని పోలీసులు వారిని అరెస్టు చేయడం లేదని అన్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో 28వ డివిజన్ పరిధి లోని ప్రభుత్వం ప్రభుత్వ భూముల్లో పేదలు గుడిసెలు వేసుకుంటే పోలీసులు దౌర్జన్యంగా అరెస్టులు చేస్తున్నారని అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావిణ్యకు పేదల గుడిసె స్థలాల కోసం వినతిపత్రం అందజేశామని జీవో నెంబర్ 58 ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు నివాస స్థలాల్లో పట్టాలు ఇస్తామని అన్నదని దాని ప్రకారం ఇల్లులేని నిరుపేదలకు ప్రభుత్వ భూముల్లో పట్టాలు పంపిణీ చేయాల్సింది పోయి ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకొని పేదలను అక్రమంగా అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు.

సిపిఎం పార్టీ పేదల పక్షాన పోరాడుతుందని వారి హక్కు అయినా నివాస స్థలం సాధించేవరకు అండగా నిలబడుతుందని అన్నారు. అధికారులు స్పందించి కబ్జకు గురైన ప్రభుత్వ స్థలాలను గుర్తించి పెన్సిలింగ్ నిర్మించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పేదలు గుడిసెలు వేసుకుంటారని హెచ్చరించారు ఈ కార్యక్రమం జోన్ కమిటీ సభ్యులు చెవుల శ్రీనివాస్, భాషపాక సంగీత, రంగరాజు విజయ, మాదాసి హేమలత, తదితరులు పాల్గొన్నారు.

గరంగరంగా మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-దామెర

దామెర మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ కాగితాల శంకర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. సభ ప్రారంభమైన కొద్దిసేపటికి అధికారులు తమ నివేదికలను వివరిస్తున్నారు. ఈ సమయంలో విద్యుత్ శాఖ వారుతమ నివేదికలను వివరిస్తున్న సమయంలో ఎస్సీ కాలనీలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం 100 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ వినియోగించుకొని మిగతా యూనిట్లకు డబ్బులు చెల్లించాలనిప్రతి ఇంటికి మీటర్ బిగించాలని వారు వివరిస్తున్న సమయంలో దామెర సర్పంచ్ శ్రీరామ్ రెడ్డి కలుగజేసుకొని మాట్లాడుతూ విద్యుత్ శాఖ వారు ఎస్సీ కాలనీలపై పడి విద్యుత్తును ఇవ్వకుండా సర్వీస్‌వైర్లను కట్ చేస్తూ రోజులకొద్దీ వారికి విద్యుత్ ఇవ్వడంలేదని ఏప్రభుత్వం కూడా ఎస్సీ కాలనీలకు ఉచితంగా విద్యుత్ ఇచ్చిందని మండిపడడంతో పాటు గ్రామంలో ఇప్పటివరకు గ్రామపంచాయతీ నిర్మాణం జరగలేదని అంటూ గ్రామాల్లో చేసిన పనికి బిల్లులు కూడా చెల్లించట్లేదని పరుషపదజాలంతో నిలదీయడంతో తమ విధులకు ఆటంకం కలిగిస్తున్నారని అధికారులు, ప్రజాప్రతినిధులు సభను వేదిక నుండి బయటికి వెళ్లిపోయారు.

అనంతరం విషయంపై ఎంపీపీ కాగితాల శంకర్ శ్రీరామ్ రెడ్డి పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు వచ్చి సభా వేదిక నుండి శ్రీరామ్‌రెడ్డిని బయటకు పంపించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రియాజుద్దీన్, ఎంపీడీవో రవీందర్, జెడ్పీటీసీ కల్పనా కృష్ణమూర్తి, వైస్ ఎంపీపీ జాకీర్‌అలీ, ఎంపీటీసీ గండు రామకృష్ణ, పొలం కృపాకర్‌రెడ్డి,ఆయా గ్రామాల సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు సమిష్టిగా కృషి చేయాలి : ఏఎల్‌వో



నవతెలంగాణ-కాజీపేట

బాల కార్మికవ్యవస్థ నిర్మూలనకు సమిష్టి కృషి అవసరమని సహాయక లేబర్ కమిషనర్ కోలా ప్రసాద్ అన్నారు. అంతర్జాతీయ బాల కార్మిక వ్యతిరేక దినం సందర్భంగా సోమవారం కాజీపేట రైల్వేస్టేషన్ లో జిల్లా బాలకార్మిక నిర్మూలన సంస్థ, బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ లైన్, బచ్పన్ బచావో ఆందోళన్, కార్మిక శాఖ, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, రైల్వే పోలీస్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్, ఆధ్వర్యంలో బాలకార్మికులు, బంధిత కార్మికులు వ్యవస్థ రూపు మాపుటకు కాజీపేట రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతాలలో ర్యాలీగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జాతీయ బాల కార్మిక నిర్మూలన సంస్థ రూపొందించిన గోడ పత్రికను ఆవిష్కరించరు. అనంతరం కాజీపేట రైల్వే స్టేషన్ లో జిల్లా బాలల పరిరక్షణ అధికారి పి సంతోష్ కుమార్ ఆధ్యక్షతన జరిగిన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన కోలా ప్రసాద్ మాట్లాడుతూ బాలకార్మిక వ్యవస్థను రూపుమాపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, 2025 నాటికి బాల కార్మికులు లేని ప్రపంచాన్ని చూడాలనే సంకల్పంతో ప్రణాళికను రూపొందించిందని, ఆపదలో ఉన్న బాలబాలికలను చెరదీయుటకు చైల్డ్ లైన్ 1098కు కాల్ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్పీఫ్ జీఆర్పీ ఇన్స్పెక్టర్ ఎం సంజీవరావు, రామ్మూర్తి,ఎన్సిఎల్పి ప్రాజెక్ట్ డైరెక్టర్ బుర్ర అశోక్‌కుమార్, బాలరక్షా భవన్ కో-ఆర్డినేటర్ శిరీష, జిల్లా బాలల పరిరక్షణ అధికారి పి.సంతోష్‌కుమార్, ప్రొటెక్షన్ ఆఫీసర్లు మౌనిక, ప్రవీణ్ కుమార్, ఎల్సీపీవో, సతీష్ కుమార్, చైల్డ్‌లైన్ కో-ఆర్డినేటర్ కృష్ణమూర్తి, ఎస్సైలు పరశురామ్, ఫాసియుద్దీన్, యాఖూబ్ పాషా,రంజిత్,ఏఎల్‌వో లు చాణక్య, వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

జగదీష్ ఆశయ సాధనకు కృషి చేస్తాం



నవతెలంగాణ-కొత్తగూడ

కుసుమ జగదీష్ ఆశయ సాధనలో పయనిస్తూ నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరేసేందుకు అహర్నిశలు కృషి చేస్తామని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మెనబోయిన వేణు అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, ములుగు జిల్లా పరిషత్ చైర్మన్, ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ కుసుమ జగదీశ్వర్ అకాల మృతితో కొత్తగూడ నాయకులు కార్యకర్తలు దిగ్భ్రాంతికి లోనయ్యారు. సోమవారం మల్లంపల్లిలో జరిగే ఆయన అంత్యక్రియలకు వెళ్లే ముందు మండల కేంద్రంలో జగదీష్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అంత్యక్రియలకు కార్యకర్తలు, నాయకులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి బానోత్ జవహర్‌లాల్ నెహ్రూ, గంగారం మండలాధ్యక్షులు ఇరుప సూరయ్య, గుగులోత్ సురేష్, ఎంపిటిసిలు సదానందం, ననుబోతుల స్వప్న లింగన్న, మాజీ వైస్ ఎంపీపీ పూల యాదగిరి, దేవేందర్ రావు, శ్రీనివాస్, సారంగపాణి, రమేష్,జితేందర్, శ్రీను పాల్గొన్నారు.

ఉత్సవాల పేరుతో అర్భాటాలు : సతీష్ గౌడ్



నవతెలంగాణ-నర్సింహులపేట

దశాబ్ది ఉత్సవాల పేరుతో ఆర్భాటాలు నిర్వహిస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి కెసిఆర్‌కు ఉత్సవాలు నిర్వహించే నైతిక అర్హత లేదని ప్రజల ఆకాంక్షలు నెరవేర్చని ప్రభుత్వానికి ఆ హక్కు లేదని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిర్ర సతీష్ గౌడ్ అన్నారు.మండలంలోని పడమటిగూడెం గ్రామంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడిచిన 10 సంవత్స రాల కాలంలో కేసీఆర్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖునీ చేసిందని నిరుద్యోగాన్ని పెంచిందని, కాంట్రాక్టు వ్యవస్థ ఉండదని చెప్పిన కేసీఆర్ క్రమబద్ధీకరణ చేయడంలో విఫలమయ్యాడని, డబుల్ బెడ్ రూమ్ ఇవ్వడంలో కెసిఆర్ మోసం చేశాడని రైతులకు రుణమాఫీ చేయకుండా రైతాంగాన్ని మోసం చేశాడని, పోడు భూములకు పట్టాలిస్తానని చెప్పి కాలయాపన చేస్తూ ప్రజల్ని మభ్యపెడుతూనే ఉన్నాడని, అర్హులైనటువంటి వారందరికీ రేషన్ కార్డు నిరుద్యోగుల అందరికీ జీవన భృతి అందించడంలో విఫలమయ్యాడని అ న్నారు. కేసీఆర్ ఇచ్చిన హామీల అమలు కోసం పోరాటాన్ని ఉధృతం చేయాలని అన్ని వర్గాల ప్రజల్ని కోరారు.




ప్రజాధనాన్ని వృథా చేస్తున్న ప్రభుత్వం : డాక్టర్ కృష్ణ

నవతెలంగాణ-జఫర్‌గడ్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆవిర్భా దినోత్సవం పేరిట లక్షల కోట్ల ప్రజాధనాన్ని వృథా చేస్తుందని ఆలిండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ బొల్లెపల్లి కృష్ణ పేర్కొన్నారు. తీగారం గ్రామంలో తేలు కాటికి గురై మరణించిన బాలిక కుటుంబాన్ని పరామర్శించారు. తిమ్మాపూర్ గ్రామంలో గుండెపోటుకు గురై మరణించిన సాంబరాజు రవి మృతదేహం పైపూలమాల వేసిన వాళ్ల అర్పించారు. అనంతరం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు లేకపోవడం దారుణమని, ఆసుపత్రిలో ఎండి డాక్టర్లను వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. నేటి వరకు పాఠశాలలకు పుస్తకాలు పంపిణీ చేయలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. నియోజవర్గంలో ఎమ్మెల్సీ కడియం శ్రీహరి,ఎమ్మెల్యే రాజయ్య వారి రాజకీయం కోసం పర్యటన చేస్తున్నారు తప్ప ప్రజా సమస్యలు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తానని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బ్లాక్ మాజీ నాయకులు భేటీ జైపాల్ రెడ్డి, జఫర్గడ్ మండల మాజీ జడ్పిటిసి పట్టపురి సదయ్య గౌడ్, బోల్లపల్లి శ్రీనివాస్, గ్రామఉపసర్పంచ్ కుస సందీప్, శాఖ అధ్యక్షులు మెరుగు మహేందర్ గౌడ్,కార్యదర్శి తాటికాయల రవి,ఎం.డి. సాదక్,పొన్నాల వెంకట్ రెడ్డి, పొన్నాల చిరంజీవి, కుస నాగిరెడ్డి, తల్లాపల్లి వీరస్వామిగౌడ్,మెరుగు ప్రసన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్ ఉన్నప్పటికీ సమస్యలు

నవతెలంగాణ-చిన్నగూడూరు




మండల కేంద్రంలోనే సబ్‌స్టేషన్ ఉన్నప్పటికీ విద్యుత్ సమస్యలు తలెత్త డంతో చీకటిలోనే గడపాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. చిన్నపాటి గాలి, వర్షానికే ట్రిప్ అవడంతో విద్యుత్ సమస్య ఎక్కడ ఉందో తెలుసుకోవడానికి విద్యుత్ అధి కారులకు, సిబ్బందికి గంటల సమయం పడుతుంది. పల్లె ప్రగతి కార్యక్రమంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి కరెంటు సమస్యలు లేకుండా విద్యుత్ సరఫరా పరిష్కరించుకోవాలని ప్రత్యేక శాసనసభ్యులు సర్వసభ్య సమావేశాల్లో, గ్రామ సభల్లో పలుమార్లు విద్యుత్ అధికారులకు పదేపదే చెప్పినప్పటికీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారైంది. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలకు ఆనుకొని ఉన్న హెూటల్ పక్కనే కరెంటు స్తంభానికి చెట్ల కొమ్మలు అల్లుకొని ఉన్నాయి. ఇంకా ఈ విధంగా మండల వ్యాప్తంగా ఆయా గ్రామాలలో కనిపించని కరెంటు స్తంభాల చెట్లు కొమ్ములు ఎన్నాయని అన్నారు. సబ్‌స్టేషన్‌కు ఫోన్ చేసిన సకాలంలో స్పందించరని, ఇప్పటికైనా విద్యుత్ సమస్యలు తలెత్త కుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసే విధంగా విద్యుత్ అధికారులు కృషి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

దశాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి

మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు



దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తొర్రూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం కమిషనర్ సింగారపు కుమార్‌తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 13న మహిళా సంక్షేమ సదస్సు రామ ఉపేందర్ గార్డెన్స్‌లో నిర్వహించడం జరుగుతుందని, ఈనెల 16న పట్టణ ప్రగతిలో భాగంగా ఎల్ వై ఆర్ గార్డెన్లో నిర్వహించే సభకు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరవుతారని తెలిపారు. కార్యకర్తలు, నాయకులు, మహిళా సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంత చేయగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, వార్డ్ కౌన్సిలర్లు గుగులోతు శంకర్, నాయకులు దొంగరి శంకర్, బిజ్జాల అనిల్,రవి, జంపా, సీనియర్ అసిస్టెంట్ కట్ట స్వామి తదితరులు పాల్గొన్నారు.

బాల కార్మికులతో పనులు చేపిస్తే చట్టరీత్యా చర్యలు


సీసీఎస్ ఇన్స్పెక్టర్ మోహన్

నవతెలంగాణ-చిన్నగూడూరు



18 సంవత్సరాలలోపు బాల బాలికలతో ప్రమాదకరమైన పనులు చేపించినట్లయితే చట్టరీత్యా నేరమని కేసులు నమోదు చేస్తామని సీసీఎస్ ఇన్స్పెక్టర్ మోహన్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ నాగవాణి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జాతీయ ఉపాధి హామీ కూలీలకు అవగాహన సదస్సు సర్పంచ్ మల్లయ్య అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. నేడు భారతదేశం ఎంతో అభివృద్ధి పథంలో పయనిస్తున్నప్పటికీ చాలామంది అభాగ్యులైన బాలలు వెట్టి చాకిరి చేస్తూ ఖర్ఖానాలలో ఇటుక బట్టీల్లో, మెకానిక్ షెడ్లలో, పాలేరుగా జీవనం కొనసాగిస్తూ చదువుకు దూరమై అనారోగ్యం పాలై అవస్థలు పడుతున్నారని అన్నారు. బాల కార్మికులతో పనులు చేయించిన, ప్రేరేపిచ్చిన చట్టరీత్యా నేరమని అలాంటి వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు మూడు సంవత్సరాల జైలు శిక్ష యాభై వేల వరకు జరిమానా విధించబడుతుందని తెలిపారు. చైల్డ్ లైన్ జిల్లా కోఆర్డినేటర్ తప్పెట్ల వెంకటేష్ మాట్లాడుతూ బాలల హక్కులు వారి సమస్యలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సత్యార్థి ఫౌండేషన్ కోఆర్డినేటర్ వసుంధర, చిత్తారి సోమన్న, సఖి ఉష, భరోసా జయశ్రీ, షీ టీం విభాగం అరుణ, ఏహెచ్టీయు ఊర్మిళ, చైల్డ్ లైన్ కౌన్సిలర్ నల్ల అరుణ, వెంకటేష్ కాజాబి, సరోజ, ఉపేంద్ర, ఉపేందర్, శ్రీలత, కళ్యాణి, తెలంగాణ ఉద్యమ కారుడు గాందసిరి వేణు, పంచాయతీ కార్యదర్శి నివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

కళాకారుడు శంకర్‌కు సన్మానం



నవతెలంగాణ-లింగాలఘనపురం

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది మహోత్సవాలను పురస్కరించుకొని తెలంగాణ సాహిత్య దినోత్సవ సందర్భంగా జిల్లా సమాచార పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి మండలంలోని నెల్లుట్ల సమీపంలో ఆర్టీసీ కాలనీ భ్రమరాంబ ఫంక్షన్ హాల్లో కవి సమ్మేళనం ఆధ్వర్యంలో కవితా గానం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా కలెక్టర్ శివలింగయ్య, అదనపు కలెక్టర్లు, జనగామ డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, జిల్లా స్థాయి కవి సమ్మేళనంలో జనగామ శంకర్ తెలంగాణ సాంస్కృతిక సారధి కవి గాయకులు, రచయిత సన్మానించారు.

మృతదేహానికి వాళులర్పించిన రజక సంఘం నాయకులు

నవతెలంగాణ-జఫర్‌గడ్



జనగామ జిల్లా జఫర్‌గడ్ మండలంలో తిమ్మాపురం గ్రామంలో డాక్టర్ సాంబరాజు రవి మృతదేహానికి పలువురు పూల మాలవేసి నివాళులర్పించారు. రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు మైలారం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఏదునూరి మదార్ రవి మృతి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో జఫర్‌గడ్ ఎంపీటీసీ జ్యోతి రజిత యాకయ్య, రాపర్తి సోమయ్య, లొంక ఐలయ్య, మేడిపల్లి వెంకటేశ్వర్లు, సాంబరాజు శ్రీను, రమేష్, మైలారం కుమార్, శంభు లింగం, జ్యోతి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

నడక అన్నివిధాల మేలు చేస్తుంది : కలెక్టర్





నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత బంగారు తెలంగాణ సాధించేందుకు మనమందరం ఆరోగ్య వంతులుగా ఉండాలని, నడక అన్ని విధాల మేలు చేస్తుందని కలెక్టర్ శశాంక అన్నారు. సోమవారం రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ స్టేడియం నుండి మదర్ థెరిస్సా విగ్రహం వరకు నిర్వహించిన తెలంగాణ రన్‌ను జిల్లా కలెక్టర్ శశాంక, జెడ్పి చైర్మన్ అంగోత్ బిందు, ఎస్పీ శరద్ చంద్ర పవార్, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే శంకర్ నాయక్ జెండా ఊపి ప్రారంభించారు. జెడ్పి చైర్మన్ కుమారి అంగోత్ బిందు మాట్లాడుతూ తెలంగాణ అన్ని రంగాలలో దేశంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు. మరింత ముందుకు పోతూ ఆరోగ్యంతో జీవన ప్రమాణాలను పెంచుకోవాలన్నారు.ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ ఫిట్‌నెస్ వలన ఉల్లాసంగా ఉంటామని మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉండి ఎక్కువ కాలం మనుగడ సాధిస్తామన్నారు.మహబూబాబాద్ శాసన సభ్యులు శంకర్ నాయక్ మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలీస్ పేరుతోశాఖ ప్రజలకు దగ్గరవ్వడమే గాక ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొని ప్రజా సేవలో భాగస్వామ్యం అంది స్తున్నదన్నారు. యువతను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు పలు కార్యక్ర మాలు నిర్వహిస్తూ మానసికంగా శారీరకంగా ఉత్తజపరుస్తూ ఉండడం అభినం దించాల్సిన విషయమన్నారు. యువతకు డప్పులతో, డి.జె.సౌండ్ సిస్టంతో ఊపు నివ్వగా కోలాటంతో ర్యాలీకి ఊపు నిచ్చారు. నర్సింగ్ కళాశాల విద్యార్థినులు పాల్గొని ర్యాలీని ఉత్తేజపరచారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కొమరయ్య, మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి అనిల్, క్రీడాకారుల అసోసియేషన్‌లు, పట్టణ, నియోజక వర్గ ప్రజలు, పోలీస్ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యువత చేతిలో దేశ భవిష్యత్తు : ఎమ్మెల్యే రాజయ్య

స్టేషన్‌ఘనపూర్ : యువత చేతిలో దేశ భవిష్యత్తు ఉందని మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం ఏసీపి రఘు చందర్ ఆధ్వర్యంలో నియోజక వర్గ కేంద్రంలో తెలంగాణ 2కే రన్ కార్యక్రమానికి ఎమ్మెల్యే రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. ఎంపీడీవో కార్యాలయం నుంచి గాంధీ విగ్రహం, ఫ్లై ఓవర్ బ్రిడ్జ్, శివునిపల్లి మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జెండా ఊపి 2కే రన్ ప్రారంభించారు. యువతను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ యువతతో దేశ ప్రగతి సాధ్యపడుతుందని, మానవాళికి మేలు యువత క్రమశిక్షణ జీవితంతో సాగితే, జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అవతరించిన పిదప గడచిన తొమ్మిది యేండ్ల కాలంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న అభివృద్ధి , సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించే విధంగా గొప్పగా తెలంగాణ టూకే రన్ నిర్వహించడంపై పోలీస్ శాఖను ప్రశంసించారు. అనంతరం రన్‌లో ముందంజలో వచ్చిన వారికి బహుమతులు, గుర్తింపు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ క్రిష్ణ వేణి, జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ రవి, తహశీల్దార్ పూల్‌సింగ్, సీఐ రాఘవేందర్, సంతోష్ కుమార్, ఎస్సైలు శ్రావణ్, వినయ్, సర్పంచ్ సురేష్ కుమార్, ఎంపిటిసిలు దయాకర్, గన్ను నర్సింహులు, గుర్రం రాజు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

2 కె రన్ ప్రారంభించిన కలెక్టర్

జనగామ: అన్ని శాఖల సమన్వయంతో తెలంగాణ రాష్ట్రం సర్వతో ముఖ అభివృద్ధి సాధించిందని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం జనగామ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 2కేరన్ ఉత్సాహంగా సాగింది.ఈ కార్యక్రమాన్ని డిసిపి సీతారాంతో కలిసి జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ టూకే రన్ స్థానిక రైల్వే స్టేషన్ నుండి నెహ్రూ పార్క్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తా మీదుగా బతుకమ్మ కుంట వరకు సాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు సాధించుకున్న తెలంగాణను సర్వతో ముఖాభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం అన్ని విధాల చర్యలు తీసుకుంటుందన్నారు. పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు గాను ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. అన్ని శాఖల సమన్వయంతో ఈ దశాబ్ద ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించుకోవడం సంతోషకరమన్నారు. అడిషనల్ కలెక్టర్లు రోహిత్ సింగ్, ప్రపుల్ దేశాయి, డిఏఓ వినోద్ కుమార్, ఏసీపి దేవేందర్ రెడ్డి, సిఐ శ్రీనివాస్ యాదవ్, ఎస్ఐలు రుక్మాచారి, సజన్, అరుణ్, నరేష్, అనిల్, పోలీస్ సిబ్బంది మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ దివ్యాంగుల పాలిట దేవుడు

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఐలయ్య

నవతెలంగాణ-పెద్దవంగర



ఆసరా పెన్షన్ల పెంపుతో రాష్ట్రంలోని వికలాంగుల పాలిట ముఖ్యమంత్రి కేసీఆర్ దేవుడిగా మారాడని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వికలాంగులతో కలిసి కేక్ కట్ చేసి, సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వికలాంగుల నాయకులతో కలిసి సీఎం కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వారికి ఆర్థిక భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల వెయ్యి రూపాయల పెన్షన్ పెంచిందని తెలిపారు. నియోజకవర్గంలోని వికలాంగులకు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ట్రై స్కూటీలను పంపిణీ చేశాడని చెప్పారు. కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు దుంపల సమ్మయ్య, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండీ ముజీబ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కూకట్ల వీరన్న, కేశబోయిన కుమారస్వామి, జాటోత్ శ్రీనివాస్, ధరావత్ దేవేందర్, దుంపల చిన్న సమ్మయ్య, వికలాంగుల సంఘం నాయకులు గుగులోత్ పంతులు, కాసాని అశోక్, శివరాత్రి సుగుణమ్మ, చింతల ఎల్లమ్మ, కందుల పద్మ, రాంపాక యాకయ్య, చిలుక సోమశేఖర్, జాటోత్ సీతారాం, జలగం సోమన్న, గుగులోత్ సక్రు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ వారిని దళితవాడలో తిరగనివ్వం

ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ చాగంటి రమేష్

నవతెలంగాణ-నెల్లికుదురు

బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనేఎస్సీ వర్గీకరణ చేపడతానని చెప్పి తొమ్మిది సంవత్సరాలు గడిచిన ఎస్సీ వర్గీకరణ చేపట్టకపోవడం వల్ల బీజేపీ పార్టీ వారిని దళిత వాళ్ళలో తిరగనివ్వమని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ చాగంటి రమేష్ హెచ్చరించారు.మండల కేంద్రంలోని స్థానిక విశ్రాంతి భవనంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని బీరు యాకయ్య అధ్యక్షతన సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీల రిజర్వేషన్ వర్గీకరణ చట్టబద్ధత కల్పించడంలో కేంద్రాల్లో ఉన్నటువంటి బిజెపి అలసత్వాన్ని ప్రదర్శిస్తుందని అధికారంలోకి వస్తే 100 రోజులలో వర్గీకరణ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన బిజెపి నేటికీ 9 సంవత్సరాలు గడుస్తున్న వర్గీకరణ ఎందుకు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో వర్గీకరణకు మద్దతు ఇస్తూనే అఖిలపక్షాన్ని ఢిల్లీకి ఎందుకు తీసుకెళ్లలేదు అని ఆయన ఆవేదన వ్యక్తం చెందారు. వర్గీకరణ బిల్లు పెట్టి ఆమోదింప చేయకుండా ఉంటే రాబోయే రోజుల్లో బిజెపి పార్టీ నేతలను దళితవాడలకు రానివ్వమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకొని తక్షణమే ప్రకటించకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మహబూబాబాద్ జిల్లా కోకన్వీనర్ పోలేపాక ప్రవీణ్ మాదిగ, తుల వెంకన్న మాదిగ, గడ్డమీద వెంకన్న మాదిగ, వడ్లకొండ రామకృష్ణ మాదిగ పాల్గొన్నారు.

మోడీ ఫాసిస్ట్ పోకడలకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహించాలి

నవతెలంగాణ-గార్ల

మండల కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ అనుసరిస్తున్న ఫాసిస్ట్ విధానాలను వ్యతిరేకంగా యువత ఉద్యమించాలని పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు గౌని భద్రయ్యసహాయ కార్యదర్శి ఇర్రి రవిలు అన్నారు. పివైఎల్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా స్థానిక చాపల మార్కెట్ సెంటర్‌లో పివైఎల్ ఆధ్వర్యంలో సోమవారం రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అచ్చేదిన్ లు తీసుకొస్తామని చెప్పి అధికారం చేపట్టిన ప్రధాని మోడి సంఘ పరివార్ కనుసన్నల్లో బిజెపి ప్రభుత్వం దుర్మార్గమైన కార్పొరేట్ విధానాలను అమలు చేస్తుందని ఆవేదన వెలిబుచ్చారు. మోడి అనుసరిస్తున్న ఫాసిస్ట్ విధానాల ఫలితమే కర్ణాటకలో బిజెపికి చెంప పెట్టు అన్నారు. ధరలు తగ్గిస్తామని ప్రకటించిన బిజెపి ప్రభుత్వం గ్యాస్, పెట్రోల్ ధరలు ఇష్టం వచ్చినట్లు పెంచుతూ సామాన్యుల నడ్డివిరిచిందని మండిపడ్డారు. సంవత్సరానికి నిరుద్యోగులకు రెండు కోట్ల ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పిన ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాలకు ఎన్ని ఉద్యోగాలు వచ్చాయో నిరుద్యోగులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బిజెపి పాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా యువత నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుసిని బాబురావు,నాయకులు శంకర్, వీరన్న, కృష్ణ, ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలలోనే ఉచిత సౌకర్యాలు

ఎంపీడీవో శేషాద్రి



నవతెలంగాణ-నెల్లికుదురు

ప్రభుత్వ పాఠశాలలోనే ఉచితంగా పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తులు తదితర సకల సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని ఎంపీడీవో శేషాద్రి అన్నారు. మండలంలోని నైనాల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి గుగులోతు రాముతో కలిసి సోమవారం విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్స్ ను పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గాయపు లింగారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎంపీడీవో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో సకల సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని తల్లిదండ్రులు తమ పిల్లలను సర్కారు బడిలోచేర్పించి సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి గుగులోతు రాము ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగారెడ్డి ఎస్ఎంసి చైర్మన్ సాయిలు పాఠశాల ఉపాధ్యాయులు ఎం.రాజు, డి.రాజశేఖర్, టి.సమ్మరాజు, జి.రాజన్న, పి.జంపయ్య, మండల ఎంఐఎస్ కోఆర్డినేటర్ మస్కపురి సుధాకర్, ఓ.ఎస్ సమ్రిన్ పాల్గొన్నారు.

గీత కార్మికులు బీసీలు కారా : శ్రీకాంత్ గౌడ్

నవతెలంగాణ-నెల్లికుదురు

తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది వేడుకల సందర్భంగారాష్ట్ర ప్రభుత్వం గౌడ కులస్తులను అవమానించిందని, రాష్ట్ర ప్రభుత్వం అందించే రూ.లక్ష ఆర్థిక సాయం జాబితాలో గౌడ కులస్తులను చేర్చకపోవడం అంతర్యం ఏమిటని సర్వాయి పాపన్న గౌడ సంక్షేమ సంఘం మానుకోట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బూరుగు శ్రీకాంత్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తులు బీసీ కులాల్లో లేరా..? గౌడులు కులవృత్తికి పనికిరారా..? తెలంగాణ ప్రభుత్వం కుల గజ్జితో కులాలను అవహేళన చేస్తూ... రాజకీయ పబ్బం గడుపుతుందని మండిపడ్డారు. గౌడన్న బ్రతికున్నప్పుడు లేని ఎక్స్‌గ్రేషియా... చనిపోగానే ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం ఎందుకు అని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక ఓటు శాతం ఉన్న గౌడ కులాన్ని ఎందుకు పరిగణలోకి తీసుకోలేదో... సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. లక్ష రూపాయల సహాయం అందించే కులాల జాబితాలో తక్షణమే గీత కార్మికుల కులాన్ని చేర్చి ఉత్తర్వులు జారీ చేయాలని,అప్పటి వరకు ఈ పథకాన్ని నిలిపివేయాలని కోరారు. ఉత్తర్వులు జారీచేయని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గీత కార్మికులను ఏకం చేసి సర్వాయి పాపన్న గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉదతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు బొల్లేపెల్లి సతీష్ గౌడ్ పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అమ్మాలి

నవతెలంగాణ-నెల్లికుదురు

ఈ వర్షాకాలం సీజన్లో రైతులకు కావలసిన నాణ్యమైన వ్యవసాయ విత్త నాలు మందు బస్తాలను పిచికారి చేసే మందులను ఆయా డీలర్లు వ్యవసాయ శాఖ నిబం ధనలు పాటించకపోతే వారిపై కఠినమైన చర్య తీసుకుంటామని వ్యవసాయ శాఖ మహబూబాద్ డివిజన్ సహాయ సంచాలకులు లక్ష్మీనారాయణ డీలర్లను హెచ్చరించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆయా ఎరువుల ఫర్టిలైజర్ పెస్టిసైడ్ డీలర్లకు అవగాహన కార్యక్రమాన్ని మండలవ్యవసాయ శాఖ అధికారి నెలకుర్తి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. మండల విత్తన ఎరు వుల, పురుగుమందుల అమ్మే డీలర్‌లందరికీ వానకాలం సీజన్‌కు సంబంధించి విత్తన విక్రయాలలో, ఎరువుల విక్రయాలలో పాటించ వలసినటువంటి జాగ్రత్తల గురించి క్రుష్తంగా వివరించారు. నియమ నిబంధనలు అతిక్రమించినచో కఠిన చర్యలు తీసుకుంటామని, రైతులను మోసం వారి లైసెన్సు రద్దు చేసే అవకాశం కూడా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ప్రవీణ్ మండలంలోని వివిధ గ్రామాల డీలర్లు పాల్గొన్నారు.

అంధకారంలో కర్క్యాల

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

మండలంలోని కర్క్యాల గ్రామంలో గత మూడు రోజులుగా విద్యుత్ సరఫరా నిలిచి పోవడంతో గ్రామంలో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అధికారులు పట్టించు కోవడంలేదని ఉపసర్పంచ్ పసులాది వెంకన్న తెలిపారు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకోని విద్యుత్ సరఫరా కోరుతున్నారు.

దరఖాస్తులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజల తమ సమస్యలపై ఇచ్చిన దరఖాస్తులను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. సోమవారం మహబూబాబాద్ కలెక్టరేట్ గ్రీవెన్స్‌లో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ కె.శశాంక స్వీకరించి మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రీవెన్స్ లో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ రోజు నిర్వహించిన గ్రీవెన్స్‌లో వచ్చిన (97) దరఖాస్తులను వివిధ శాఖల అధికారులకు సత్వర పరిష్కారానికై కలెక్టర్ ఆదేశించారు.

జర్నలిస్టును సత్కరించిన కలెక్టర్

నవతెలంగాణ-మహబూబాబాద్



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆదివారం మహ బూబాబాద్ జిల్లా ఐడిఓసిలో జరిగిన కవి సమ్మేళనంలో పాల్గొన్న ప్రముఖ పాత్రికేయులు గుండోజు శ్రీనివాస్‌ను జిల్లా కలెక్టర్ శశాంక సత్కరించడం జరిగింది. తెలంగాణ అభివృద్ధిపై పాత్రికేయులు, కవి గుండోజు శ్రీనివాస్ వినిపించిన కవితకుగాను ఆయనను జిల్లా కలెక్టర్ శశాంక అభినందించి సత్కరించారు.ఈ సందర్భంగా గుండోజు శ్రీనివాస్ మాట్లాడుతూ తనకు కవి సమ్మేళనంలో పాల్గొనే అవకాశం కల్పించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

అర్హులైన బీసీలు సద్వినియోగం చేసుకోవాలి

రజక సంఘం మండల అధ్యక్షుడు లింగమూర్తి

నవతెలంగాణ-పెద్దవంగర



బీసీ కులవృత్తులు, చేతి వృత్తుల వారికి ఆర్థిక సహాయం క్రింద ప్రభుత్వం అందించే లక్ష రూపాయలను అర్హులైన బీసీలు సద్వినియోగం చేసుకోవాలని రజక సంఘం మండల అధ్యక్షుడు బోనగిరి లింగమూర్తి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండల వ్యాప్తంగా ఆర్థిక సహాయం కోసం బీసీ కుల, చేతివృవత్తుల వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ సహాయం కోసం రెండు సంవత్సరాల క్రితం జారీ చేసిన కుల, ఆదాయం ధ్రువీకరణ పత్రం మొదలగు పత్రాలతో ఈ నెల 20 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ నిర్ణయం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బానోత్ వెంకన్న, పోచారం గ్రామ పార్టీ అధ్యక్షుడు కూకట్ల వీరన్న, సతీష్ రెడ్డి, చిలుక సిద్దు, మహేష్, చెరుకు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

2కే రన్ తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-లింగాలఘనపురం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ప్రతిష్టాత్మకంగా చేపట్టిన, తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా, స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ పోలీస్ శాఖ ఎస్ఐ ప్రవీణ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహిస్తున్న 2కే రన్‌కు బయలుదేరిన లింగాలగణపురం మండల నాయకులు భారీగా తరలివెళ్లారు.

2 కే రన్‌లో గెలుపొందిన అభ్యర్థులకు నగదు ప్రోత్సాహకం

నవతెలంగాణ-బచ్చన్నపేట



తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈరోజు జనగాం డివిజన్ స్థాయిలో పోలీసు వారు నిర్వహించిన 2కే రన్‌లో జనగాం నర్మెట బచ్చన్నపేట తరిగొప్పుల పోలీస్ స్టేషన్ పరిధిలోని యువత పాల్గొనగా అందులో బచ్చన్నపేట మండలంకి చెందిన రాయపురం కార్తీక్ ఇందిరానగర్ కాలనీ బచ్చన్నపేట మొదటి స్థానం, రాగిరు అజయ్, బీడీ కాలనీ బచ్చన్నపేట, వల్లపు చంద్రకుమార్ చంద్రయ్య తృతీయ స్థానంలో రాగా వారికి ప్రోత్సాహకంగా బచ్చన్నపేట ఎస్సై క్యాష్ ప్రైస్ అందజేయడం జరిగింది.గెలిచిన వారిని వెస్ట్ జోన్ డిసిపి సీతారాం, జనగాం ఏసిపి దేవేందర్ రెడ్డి, సిఐ నర్మెట్ట నాగబాబు, ఎస్సై బచ్చన్నపేట నవీన్ కుమార్ అభినందించారు.

అర్హులందరూ ఓటర్ నమోదు చేసుకోవాలి

తహసిల్దార్ గంగాభవాని

నవతెలంగాణ-బచ్చన్నపేట

అర్హులందరూ ఓటర్ నమోదు చేసుకోవాలని తహసిల్దార్ గంగాభవాని అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కార్యాలయంలో బూతు లెవల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అక్టోబర్ 23 వరకు 18 ఏళ్లు నిండిన యువతి యువకులు ఓటర్ నమోదు చేసుకోవాలన్నారు. ఓటరు నమోదు చేసుకోవడానికి పదవ తరగతి మెమో జత చేయాలని కోరారు. అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం చేపట్టే అవకాశం ఉందన్నారు.వాటి వివరాలను త్వరలోనే తెలియపరుస్తామన్నారు. ఓటర్ నమోదులో తప్పు ఒప్పులను సవరించాలని, 4 అక్టోబర్ వరకు 2023 నాటికి ఫైనల్ పబ్లికేషన్ చేయాల్సి ఉంటుందని ఆమె వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐలు భగత్ రెడ్డి, ఆంధ్రయ, సీనియర్ అసిస్టెంట్ సుమన్, బిఎల్‌వోలు పాల్గొన్నారు.

ప్రారంభమైన బడులు - బడిబాట ర్యాలీలు



నవతెలంగాణ-వేలేరు

మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు సోమవారం పునఃప్రారంభమయ్యాయి. ప్రభుత్వ పాఠశాలలను హెచ్ఎంల ఆధ్వర్యంలో మామిడి తోరణాలు, పూలదండలతో అలంకరించి పండుగవాతావరణంలో ప్రారంభించారు. జెడ్పీహెచ్ఎస్ వేలేరు పాఠశాలలో హెచ్ఎం నాగకుమారి ఆధ్వర్యంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూపాదుస్తులు పంపిణీచేసారు. ఎంపిపిఎస్ వేలేరు పాఠశాలలో విద్యార్థుల ఆధ్వర్యంలో బడిబాట ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు, వేలేరు సర్పంచ్ కాయిత మాధవ రెడ్డి , ఎసెంసి చైర్మన్ సూత్రపు తిరుమల, సిఆర్పి మొగిలిచెర్ల శ్రీనివాస్, వెంకటేశ్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

2కే రన్ విజేతలుగా బాలాజీ నగర్ వాసులు



నవతెలంగాణ-నల్లబెల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం మండలానికి చెందిన యువకులు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నర్సంపేటలో నిర్వహించిన నెక్కొండ రోడ్డు నుండి అంబేద్కర్ సెంటర్ వరకు టుకే రన్‌లో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మండల యువకులకు స్థానిక ఎస్సై నగేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన యువకులు, టిఆర్ఎస్ మండల కన్వీనర్ ఉడుగుల ప్రవీణ్ గౌడ్, గందె శ్రీనివాస్ గుప్తా, బోట్ల పవన్, గ్రామాల సర్పంచ్‌లు, ఇతర ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

నవతెలంగాణ-ఖానాపురం



మండలంలోని అశోక్‌నగర్ గ్రామ శివారులో డీ ఫ్లోరైడ్ ప్రాజెక్టు సమీపంలో గుర్తుతెలియని మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారని ఎస్సై తిరుపతి తెలిపారు. ఎస్ఐ అందించిన వివరాల ప్రకారం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించగా మృతుడి ధరించిన చొక్కాజేబులో విజిటింగ్‌కార్డు గుర్తించినట్లు తెలిపారు. విజిటింగ్‌కార్డుని బట్టి హనుమకొండ సుబేదారి ఎస్‌వీ కాలనీకి చెందిన మాలోతు మంజ (60) తండ్రి గోబ్రియాగా గుర్తించినట్టు వారు తెలిపారు. మృతదేహనికి సంబంధించి వివరాలను వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా ఘటనా స్థలానికి ఆయన కుమారుడు చేరుకొని పరిశీలించి తనతండ్రి మృతదేహంగా ధ్రువీకరించినట్లు తెలిపారు. మృతుడికి మతిస్థిమితం సరిగా లేదని, వడదెబ్బ కారణంగా మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. కుమారుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నట్లుగా ఎస్సై తెలిపారు.

తిరుపతిలో అఖండ హరినామ సంకీర్తన

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని గట్లకానిపర్తికి చెందిన శ్రీ వెంకటేశ్వర శరణాగతి శివాలయం భజన మండలి సభ్యులు తిరుమల తిరుపతి దేవస్థానంలో హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం అఖండ హరినామసంకీర్తన చేశారు. ఈ కార్యక్రమంలో గూడా వాసుదేవమూర్తి, అశోక్ కుమార్, కుమారస్వామి, పూర్ణాచారి, శేషకుమార్, సంతోష్ బాబు, మధు, రమేష్, సత్యనారాయణ పాల్గొన్నారు.


ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య : ఎంఈవో

నవతెలంగాణ-నల్లబెల్లి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న మన ఊరు మనబడి కార్యక్రమంలో అనేక పాఠశాలలు రూపుదిద్దుకొని ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య వసతులు కల్పిస్తున్నారని ఎంఈఓ చదువుల సత్యనారాయణ అన్నారు. పాఠశాలలు సోమవారం పునఃప్రారంభంకాగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను, రుద్రగూడెం, నారక్కపేట, గుండ్లపాడు, బజ్జుతండా పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల బయోమెట్రిక్ అటెండెన్స్, బడిబాటరికార్డ్స్, నూతన అడ్మిషన్ల వివరాలను పరిశీలించారు. అనంతరం పాఠశాలల్లో నిర్వహిస్తున్న 'మనఊరు-మనబడి అభివృద్ధి' పనులను ఏఈ చందర్‌తో కలిసి పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్యను అందించడంలో ముందు ఉన్నాయని, తల్లిదండ్రులు, విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, రవీందర్, శ్రీనివాస్, విజేత, కిరణ్,మౌర్య, సిఆర్‌పీ సిబ్బంది రాజేందర్, ఇతర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సర్కారు బడుల్లోనే మౌలిక సదుపాయాలు



పర్వతగిరి : సర్కారు బడుల్లోనే తగిన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి అని మండలంలోని ఇస్లావత్ తండా సర్పంచ్ ఇస్లావత్ రమేష్ తెలిపారు. ప్రొఫెసర్ జయంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం ఇస్లావత్ తండా గ్రామ పంచాయతీ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి ఇంటింటికి వెళ్లి విద్యార్థులను సర్కారు బడికి పంపించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం డి మోసీన్, ఉపాధ్యాయులు సాంబారి అనిల్ కుమార్,స్థానికులు మూడు హచ్చి, మూడు నాను, దస్రు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌పీఐలో పలువురి చేరిక

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా ఆతావాలే రాష్ట్ర అధ్యక్షులు పసుల రవికుమార్ సమక్షంలో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు ఆర్‌పిఐలో చేరగా వారిని ఆహ్వానించి పార్టీ కండువాలకప్పారు. పార్టీలో చేరిన వారిలో జన్ను సాంబయ్య, చిలుముల పుష్ప, గాదెరాములు, జన్నారపు లక్ష్మి, రవీందర్,రాజు, మోహన్ రావు, ఈ సందర్భంగా పసుల రవి కుమార్ మాట్లాడుతూ ఈరోజు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ అభిమానం రోజురోజుకు పెరుగుతున్న ప్రజల ఆదరాభిమానం మేము ప్రజల కష్ట సుఖాల్లో పాల్గొంటూ వారికి ఏ సేవ చేయడానికి ముందు ఉంటామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్పి పార్టీ సీనియర్ నాయకులు బొజ్జతారకం, ఆర్‌పిఐ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సరిగోముల స్నేహలత, సంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బుల్లెట్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలని సీపీకి వేడుకోలు

నవతెలంగాణ-హనుమకొండ

తన భర్త కానిస్టేబుల్ చిన్నం రాజు కు సంబంధించిన శాఖపరమైన బెనిఫిట్స్ మంజూరీ చేసి తనకు, పిల్లలకు న్యాయం చేయాలని మరణించిన కానిస్టేబుల్ చెన్నం రాజు భార్య చెన్నం శ్రీదేవి వేడుకుంది. సోమవారం శ్రీదేవి తన కుటుంబ సభ్యులతో వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. నా భర్త చెన్నం రాజు కానిస్టేబుల్ పీసీ నెంబర్ 2250 హనుమకొండ జిల్లా శాయంపేట మండలం కొప్పుల చలివాగులో అనుమానాస్పద స్థితిలో మరణించగా శాఖగా పరంగా రావలసిన పలు బెనిఫిట్స్ రాకుండా అడ్డుపడుతున్న భర్త కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకొని నాకు నా పిల్లలకు రక్షణ కల్పించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ను వేడుకుంది. నా భర్త రాజును వారి కుటుంబ సభ్యుల హత్య చేశారని అనుమానం వ్యక్తం చేసింది. భర్త చనిపోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న నాకు నిలువ నీడ లేక తినడానికి తిండిలేక నాతో పాటు నా కొడుకులు కూడా ఉంటున్నారని బోరున విలపించింది. శాఖా పరంగా రావలసిన బెనిఫిట్స్ కొరకు అన్ని సర్టిఫికెట్లు పలు కార్యాలయాల చుట్టూ తిరిగి తీసుకొని అన్నిసర్టిఫికెట్లు పోలీస్ స్టేషన్లో ఇచ్చి ఫిర్యాదు చేశానని అయినా నాకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేసింది. ఇప్పటికైనా తన భర్తకు సంబంధించిన బెనిఫిట్స్ వెంటనే మంజూరు చేయాలని కోరుతోంది. అనుమానాస్పద మృతిగా ఫిర్యాదు చేయవద్దని నన్ను బెదిరిస్తున్నారని సమగ్ర విచారణ జరిపి నాకుటుంబానికి న్యాయం చేయాలని వేడుకుంది.

ప్రాథమిక పాఠశాలను పరిశీలించిన ఎంపీపీ

నవతెలంగాణ-ఖానాపురం

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను సోమవారం ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు పరిశీలించారు. పాఠశాల లో అదనపు తరగతి గదుల నిర్మాణానికై విడుదల చేసిన రూ.30 లక్షలతో నిర్మిస్తున్న తరగతి గదులను వారు పరిశీలించారు. అనంతరం వారు ఉపాధ్యాయులతో మాట్లాడుతూ తరగతి గదులు పెరిగినందున విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని ఈ సందర్భంగా వారిని ఆదేశించారు. అనంతరం గుత్తేదారునికి ఫోన్ చేసి పనులు త్వరగా పూర్తిచేసి తరగతి గదులను వాడకంలోకి తేవాలని, దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చేతుల మీద నూతన తరగతులను ప్రారంభోత్సవం చేయాలని తెలిపారు. ఎంపీపీ వెంట దాసరి రమేష్, ఉపాధ్యాయ బందం ఉన్నారు.

ఎన్నికల జాబితా సవరణకు ఇంటింటి సర్వే చేపట్టాలి

నవతెలంగాణ-శాయంపేట



రాబోయే ఎన్నికలను పురస్కరించుకొని కొత్త ఓటర్ల జాబితా కోసం, ఎన్నికల జాబితా సవరణకు ఇంటింటి సర్వే చేపట్టి సమర్థవంతంగా పూర్తి చేయాలని డిప్యూటీ తహశీల్దార్ భద్రునాయక్ బిఎల్‌వోలను ఆదేశించారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం బిఎల్‌ఓ లతో రివ్యూ సమావేశాన్ని డిప్యూటీ తహసిల్దార్ భద్రునాయక్ నిర్వహించారు. ఓటర్ల జాబితాలో చనిపోయిన వారి పేర్లను ఎంతమంది గుర్తించారని, జాబితాలో డబల్ ఓటర్లు ఉన్నా గుర్తించాలని, వీటి కోసం గ్రామంలో ఇంటింటికి వెళ్లి సమగ్ర సమాచారం సేకరించాలని సూచించారు. అతి త్వరలో ఎన్నికల షెడ్యూలు గడువు సమీపిస్తుండడంతో త్వరితగతిన ఎన్నికల జాబితాను సమగ్రవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

గట్టికల్ గ్రామంలో... అధ్వానంగా రోడ్ల పరిస్థితి

ఒంటెద్దు పోకడగా గ్రామ సర్పంచ్ భర్త

ఇబ్బందులు పడుతున్న గౌడ్ల బజార్ ప్రజలు

బురదమయమైన రోడ్ల ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్



నవతెలంగాణ-రాయపర్తి

అమాత్యుడు గ్రామాలను సస్యశ్యామలం చేయడానికి అహర్నిశలు కషి చేస్తుంటే గ్రామాల సర్పంచ్‌లు సైతం వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ గ్రామాల్లో సకల సౌకర్యాలను ఏర్పాటు చేసుకుంటూ పూర్తిస్థాయిలో సిసిరోడ్లు, బీటీ రోడ్లను నిర్మించుకుంటున్నారు. దీనికి భిన్నంగా గట్టికల్ గ్రామ సర్పంచ్ ఆమె భర్తతీరు చూస్తే బురదలో రాయి వేసి దాటుపోయినట్లు అనే మాదిరిగా గ్రామ పాలన చేస్తున్నాడని దాంతో గట్టికల్‌కు సర్పంచ్ భర్త తీరు ఇబ్బందికరంగా ఉందని గ్రామస్తులు ముక్తకంఠంతో ఆరోపిస్తున్నారు. సర్పంచ్ భర్త తీరుతో గ్రామంలోని అంతర్గత రోడ్లు బురదమయం కావడంతో కొందరు యువకులు అధ్వాన్నంగా ఉన్న రోడ్డు ఫోటోలు, వీడియోలను వాట్సాప్ గ్రూపులో షేర్ చేయడంతో అవి సోమవారం సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతున్నా యి. వివరాలోకి వెళితే గ్రామస్తుల కథనం ప్రకారం గట్టికల్‌లో గౌడ్లబజార్, ముత్యాలమ్మ గుడిరోడ్ల మార్గాన గ్రామస్తులు ఎక్కువగా ప్రయాణిస్తుంటారని వ్యవసాయ పొలాల వద్దకు తాటి వనానికి.. ముత్యాలమ్మ గుడికి వెళ్లాలన్న ఈ రోడ్ల మార్గంగానే వెళ్ళవలసి వస్తుంది తెలిపారు. ప్రస్తుతం ఆ దారులే బురదమయంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత శనివారం రాత్రి కురిసిన వర్షంతో దారులు మరింత బురద మయంగా తయారయ్యాయని తెలిపారు. ఇదిలా ఉండగా గ్రామానికి చెందిన చిర్ర యాక సాయిలు తన వ్యవసాయ పొలం వద్ద బావి గడ్డను జెసిబి సహాయంతో చదును చేయించుకుంటున్నాడు దాంతో సుమారు10 ట్రాక్టర్లు బావిగడ్డ మొరంను ఇండ్లలో పోసురున్నారు. ఈ క్రమంలో రోడ్డు నాటువేసే పొలం మడిల తయారైంది. దీంతో స్థానిక మహిళలు ట్రాక్టర్ డ్రైవర్లతో వాగ్వాదానికి దిగి తమ బాధను వెళ్లబుచ్చుకున్నారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతుంది. దీనంతటికీ కారణం గ్రామ సర్పంచ్ భర్తే అని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

గత సంవత్సరం దసరా పండుగ సందర్భంగా రోడ్డు వేస్తానని గౌడ్ల బజారుకు ఉన్న సైడ్ కాలువను పూర్తిగా తొలగించి మట్టి పోయించాడని అప్పటినుండి మాటలు చెప్పుకుంటూ కాలం వెళ్లదీస్తున్నాడని ప్రజలు తెలిపారు. సైడ్ కాలువ ఉన్నంతవరకు బాగానే ఉండేదని చెప్పారు. ఇప్పటికైనా సర్పంచ్ మొండి వైఖరిని వీడి గ్రామస్తులకు కనీసం అంతర్గత రోడ్లు, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి సౌకర్యాలు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. అధికారులు తమ రోడ్డు సమస్యను పరిష్కరించాలని వేడుకుంటున్నారు.

మెగాజాబ్ మేళాకు విశేష స్పందన

నాన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి

60 డివిజన్ కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

దాస్యం ప్రణయ్‌భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం హనంకొండలోని నయీంనగర్‌లో వాగ్దేవి డిగ్రీ మరియు పిజి కళాశాలలో నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమంకు విశేషమైన స్పందన రావడం జరిగిందని ఫౌండేషన్ చైర్మన్ దాస్యం అభినవ్ భాస్కర్ మీడియాతో పంచుకున్నారు. ఉదయం 10:30 గంటలకు కాకతీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య తాటికొండ రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి యువతి యువకులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతి,యువకుల కోసం దాస్యం ప్రణయ్‌భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంత భారీ స్థాయిలో జాబ్ ఫెయిర్‌ను నిర్వహించి అదే స్థాయిలో ఉద్యోగాలు కల్పించాలని దృఢ సంకల్పంతో ఉండడం అభినందనీయమన్నారు. స్వర్గీయ దాస్యం ప్రణ య్‌భాస్కర్ ఫౌండేషన్ పేరుమీద నేడు మీకు ఉద్యో గాలు కల్పిస్తుంటే నాకు మాత్రం ఆనాడు ఆయనే ప్రత్యేక్షంగా నేను అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉద్యోగం పొందడానికి కృషి చేసిన విషయాన్ని ఈ సభాముఖంగా మీముందు ఉంచుతున్నాని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు ఈ జాబ్ మేళా ద్వారా ఉద్యోగం సాధించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన కోరారు.

అనంతరం ఫౌండేషన్ చైర్మన్, 60వ డివిజన్ కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్ మాట్లాడుతూ దాస్యం ప్రణయ్ భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న మెగా జాబ్ మేళాకు విశేష స్పందన రావడం. ఒక రకంగా బాధకరమైనప్పటికి ఇంకోరకంగా సంతోషాన్ని ఇస్తుంది. ఎందుకంటే ఇంత స్థాయిలో నిరుద్యోగితను చూడడం ఒక రకంగా బాధకారమైనప్పటికి... మా ఫౌండేషన్ కల్పిస్తున్న అవకాశాన్ని అందిపుచ్చుకుని ఉద్యోగం సాధించాలనే కసితో జాబ్ మేళాకు రావడం అభినందనీయమన్నారు. ముందుగా ఈ జాబ్ మేళా ఏర్పాటు నేపథ్యం ఒకసారి మీ దృష్టికి తీసుకెళ్లి ముందుకు వెళ్తానునేను వివిధ కార్యక్రమాలకు హాజరవుతున్న క్రమంలో చాలా మంది యువత అన్న ఏమైనా జాబ్ ఉంటే పెట్టించండి చాలా మంది యువకులు సంప్రదించిన సందర్భాలు కోకొల్లలుగా ఉన్నాయి.

అట్లాంటి సన్నివేశాల నుండి పుట్టిందే ఈ మెగా జాబ్ మేళా. చాలా అవసరం ఉన్న వారికి ఉద్యోగం కల్పి స్తే... ఎలా ఉంటుందో ఒక సంఘటనను ఈ వేదిక ద్వారా మీ దృష్టికి తీసుకువస్తాను.

అనంతరం జాబ్ మేళాలో 100కు పైగా కంపెనీలు పాల్గొనగా 3050 ప్రత్యేక్షంగా నమోదు జరుగగా 1650 ఆన్లైన్ ద్వారా నమోదు జరిగింద ని అందులో మొదటి విడతగా 800 మందికి ఉద్యోగాలను కల్పిస్తే అందులో రూ.2.50 లక్షల వార్షిక వేతనం వాళ్ళ నుండి నెలకు రూ.18 వేల జీతం వరకు ఎంపికైన అభ్యర్థులు ఉన్నారు.

రెండవ దశలో ఇంకా ఇంటర్వ్యూలు జరుగుతుండగా అందులో దాదాపుగా 350 మందికి ఉద్యోగాలు కల్పించనున్నామని అభినవ్ భాస్కర్ ప్రకటన విడుదల చేశారు. రాబోయే రోజుల్లో నిర్వహించే పలు సేవా కార్యక్రమాలకు ఈమెగా జాబ్ మేళా వెయ్యి ఏనుగుల బలాన్ని చేకూర్చింది. ఇందులో భాగమైన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఏ శేషాచలం, 60వ డివిజన్ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు రాంరాజ్, ప్రధాన కార్యదర్శి రోకులసతీష్, పలు కంపెనీల ప్రతినిధులు, యువతి, యువకులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల సాధనే ఏఐటీయూసీ ధ్యేయం



నవతెలంగాణ-మట్టెవాడ

పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను తొలగించాలని చూస్తున్న పాలకుల తీరుపై కార్మికుల హక్కుల కాపాడడం కోసం పోరాడుతున్న ఏఐటీయూసీ పోరాటా లకు ఆకర్షితులైన వివిధ ట్రేడ్ యూనియన్ లలో నుండి ఏఐటియుసి లకు రావడం హర్షించదగ్గ విషయమని సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి , ఏఐటియూసి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ అన్నారు. శంభునిపేట రంగసాయిపేట పలు ప్రాంతాలలో వివిధ కార్మిక సంఘాల నుండి ప్లంబర్ కార్మికులు ఏఐటియుసి చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై సోమవారం శివనగర్ లోని తమ్మెర భవన్‌లో ఏఐటీయూసీలో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా సహాయ కార్యదర్శి షేక్ భాషామియాతో కలిసి విచ్చేసిన వారు మాట్లాడుతూ కొట్లాడి ప్రాణ త్యాగాలతో 44 కార్మిక చట్టాలను సాధించుకున్నామని వాటిని దొంగ దారిన కేంద్ర ప్రభుత్వం నాలుగు కొడ్లుగా చేసి కార్మికుల నడ్డి విరివాలని చూస్తుందని అన్నారు. పేరిగిన నిత్యవసర సరుకుల ధరలతో కార్మికుల బతుకులు అత్యంత దుర్భరం అయ్యాయని జిఎస్టి పేరుతో దొంగ దారిన దోచుకుంటున్న కేంద్ర ప్రభుత్వానికి కార్మికులు బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. కార్మికులకు తెలంగాణ రాష్ట్రంలో కూడా న్యాయం దక్కడం లేదని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర శాసన చట్టం చేస్తూ 1996 సంవత్సరంలో కొట్లాడి సాధించుకున్న వెల్ఫేర్ బోర్డును కొందరు స్వార్థ పరులు దుర్వినియోగం చేశారని సంక్షేమ బోర్డును తిరిగి గాడిలో పెట్టి నిధులు సమకూర్చాలని డిమాండ్ చేశారు. సంక్షేమ బోర్డు దుర్విని యోగం చేయడం వల్ల కార్మికులకు బెనిఫిట్స్ అందడం లేదని భవననిర్మాణ కార్మికులు క్లెయిమ్‌లు పెట్టుకుంటే 40రోజుల్లో కార్మికుల ఖాతాలో పడాల్సింది ఉండగా సంవత్సరాలు గడుస్తున్న ఒక్క రూపాయి కూడా వచ్చిన పాపాన పోలేదని కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమం ప్లంబర్ కార్మికులు రాజేందర్, నూతి రమేష్, శివ రాజు ,నరేష్, శీను, కుమార్,వేణు, నరేష్, పాషా, మధు, కృష్ణ,బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ సంక్షేమ కార్యాలాయాలు ఏర్పాటు చేయాలి : టీజేఎస్

నవతెలంగాణ-నర్సంపేట

మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ కార్యాలాయాలకు శాశ్వత భవనాలను ఏర్పాటు చేయాలని తెలంగాణ జనసమితి రాష్ట్ర కమిటీ సభ్యులు షేక్ జావెద్ డిమాండ్ చేశారు. సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జావెద్ మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై తొమ్మిదిన్నర యేండ్లు గడిచినా ఇంత వరకు మైనార్టీ కార్పోరేషన్‌లకు ప్రత్యేకంగా కార్యాలయాలను ఏర్పాటు చేయలేదన్నారు. వరంగల్ జిల్లా కార్యాలయం ఎక్కడ ఉందో తెలియని పరిస్థితి ఉందని, మైనార్టీలకు సంబంధించి 5 శాఖలు పూర్తిగా నిర్వీర్యంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. సర్క్యూట్ గెస్టు హౌజ్ సమీపంలో అండ్అండ్‌బీ కి సంబంధించిన భవనంలో తాత్కళికంగా కార్యాలయాన్ని కొనసాగిస్తుండగా ఇటీవల ఆర్అండ్‌బీ అధికారులు బలవంతంగా ఫర్నిచర్‌ను పక్కకు పడేయడం విచారకరమన్నారు. ఈ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసికెళ్లినా స్పందించకపోవడం శోచనీమన్నారు. మైనార్టీల సంక్షేమం పట్ల ఈ ప్రభుత్వానికి ఏపాటి శ్రద్ద ఉందో ఇట్టే తెల్సుతుందన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి శాఖల నడుమ సమన్వయం చేసి వెంటనే శాశ్వత కార్యాలయాలను ఏర్పాటు చేయాలన్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో 15 మైనార్టీ గురుకులాలకు శాశ్వత భవనాలను నిర్మించాలన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలన్నారు. గురుకులాల నిర్వహణలో అవకతవకలు చోటుచేసుకుంటున్నాయని తద్వారా విద్యార్థులకు పౌష్టికాహారం కొరవడిందని వెంటనే డీఎండబ్ల్యూ అధికారులకు పూర్తి అధికారాలను ఇవ్వాలన్నారు. మైనార్టీల సంక్షేమానికి తగిన కేటాయింపులు చేసి నిధులను విడుదల చేయాలని కోరారు.

ఏం అభివృద్ధి చేశారని దశాబ్ది ఉత్సవాలు : నాయిని రాజేందర్‌రెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తొమ్మిదేళ్ల కాలంలో ప్రజలకిచ్చిన హామీలు అమలులో పూర్తిగా విఫలమైన బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం అభివృద్ధి చేశారని తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి విమర్శించారు. సోమవారంహన్మ కొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు ప్రజలను మభ్య పెట్టి ఎన్నో హామీలు ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక వాటిని తుంగలో తొక్కుతున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలపై ఎన్ని పోరాటాలు, ఉద్యమాలు చేసినా దున్నపోతు మీద నీళ్ళు పోసిన చందంగా మారిందని దుయ్యబట్టారు. ఒకరిపై ఒకరు అభాండాలు వేసుకుంటూ ప్రజలకు జవాబు చెప్పకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. నిరుపేదలకు అందాల్సిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ నిర్మాణం కలగానే మిగిలింది.

ఒకొక్క డబుల్ బెడ్ రూమ్ ఇంటికి 10 మంది దగ్గరి నుండి డబ్బులు వసూలు చేసిన ఎమ్మెల్యే అనుచరులు తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్నా పేద ప్రజలకు ఇంతవరకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎందుకు ఇవ్వడం లేదు ఎమ్మెల్యే జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రతీ సోమవారం పోలీస్ గ్రీవెన్‌సెల్‌లో చూస్తే 70 శాతం ఫిర్యాదులు బిఆర్ఎస్ నేతల కబ్జాలపైనే ఇస్తున్నారని అన్నారు.

ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ నాయకత్వంలో విజయ్‌భాస్కర్, సోడా కిరణ్‌లు, రంజిత్ రెడ్డిలు భూ కబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. పద్మాక్షి గుట్ట దగ్గర ఉన్న భద్రకాళి చెరువు దగ్గర ఉన్న ఎఫ్‌టిఎల్ ల్యాండ్‌లో రాత్రి పగలు మొరం మట్టిపోస్తూ చదును చేసి భూకబ్జాలకు పాల్పడటం లేదా ? హన్మకొండ పోచమ్మకుంటలోని హనుమాన్ టెంపుల్ భూమని వరంగల్‌లోని వ్యాపరవేత్తలకు డబ్బులు తీసుకోని వాటాలు తీసుకున్నది నిజాంకాదా? కబ్జాలకు పాల్పడుతున్న బిఆర్ఎస్ నాయకు లపై ధైర్యంగా కంప్లైంట్ ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు.

భూభాకాసురుల నుండి భద్రకాళి చెరువును రక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాసరావు, గ్రేటర్ వరంగల్ కార్పొరేటర్లు తోట వెంకన్న, పోతుల శ్రీమాన్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పల్లె రాహుల్ రెడ్డి, బొమ్మనపల్లి అశోక్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గొర్రె మహేందర్, బంక సంపత్ యాదవ్, డివిజన్ ధ్యక్షులు అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ లబ్ధి కోసమే బీసీ కార్పొరేషన్ రుణాలు

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రాబోయే ఎన్నికలలో బీసీ ఓట్లను రాబట్టుకోవడానికి, రాజకీయ లబ్ధి పొందడానికి కులవృత్తులకు లక్ష రూపాయల బీసీ కార్పొరేషన్ రుణాలు అందిస్తున్నామని కొత్త నాటకానికి తెర లేపారని వైఎస్ఆర్‌టిపి మండల అధ్యక్షులు మారపల్లి సుధాకర్ సోమవారం ప్రభుత్వాన్ని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల పేరుతో రూ.120 కోట్ల ప్రజాధనాన్ని ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుందని మండిపడ్డారు. ఈనెల 2 నుండి 22 వరకు నిర్వహించనున్న ఉత్సవాల పేరుతో సొంత పార్టీ రాజకీయ ప్రచారం చేసుకుంటుందని తెలిపారు. మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్, శాయంపేట ఆత్మకూర్ రోడ్డునిర్మాణం చేపట్టకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి ప్రత్యేక చొరవ తీసుకొని అభివృద్ధి పనులు పూర్తి చేయాలని కోరారు. దళిత బంధువు వలె బీసీలకు కూడా బీసీ బంధు పథకం వర్తింపజేసి బీసీ కులస్తులను ఆదుకోవాలని, లేనియెడల రాబోయేఎన్నికల్లో బీసీ కులస్తులందరూ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

ప్రైవేట్ విద్యా సంస్థల డ్రైవర్లు, క్లీనర్ల వేతనాలు పెంచాలి

నవతెలంగాణ-హన్మకొండ



జిల్లాలోని ప్రైవేట్ విద్యాసంస్థల బస్సు డ్రైవర్లు, క్లీనర్ల వేతనాలు పెంచాలని తెలంగాణ ఓరుగల్లు ప్రైవేటు విద్యాసంస్థల బస్సు డ్రైవర్స్, క్లీనర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. సోమవారం వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో యూనియన్ నాయకులు మాట్లాడారు. నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుచున్న ప్రైవేటు విద్యాసంస్థల బస్సు డ్రైవర్ల కనీస నెలసరి వేతనం రూ.21 వేలు, క్లీనర్‌కు రూ.12వేలు ఇవ్వడంతోపాటు ఈఎస్ఐ, పీఎఫ్ 12 నెలల వేతనంతో పాటు ఒక నెల వేతనం బోనస్, రెండు జతల యూనిఫాం, ఒక జత షూస్, నెలకు రెండురోజులు సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇద్దరు పిల్లలకు ఉచిత విద్య, జాబ్ అపాయింట్‌మెంట్ లెటర్స్, ఐడి కార్డు ఇవ్వాలని, టెంపరరీ డ్రైవర్‌కు ఫుల్‌డే అయితే రూ.ఒకవేయి, సగంపూట అయితే రూ.500లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆర్టిఏ నిబంధనల మేరకు పరిమితమైన విద్యార్థులను మాత్రమే బస్సులో ఎక్కించుకోవాలని కారణం లేకుండా డ్రైవర్, క్లీనర్‌లను తొలగిస్తే మూడు నెలల వేతనం ఇవ్వాలని, బస్సులు ప్రమాదాల గురైతే విద్యా సంస్థల యాజమాన్యాలే భరించుకోవాలన్నారు.

న్యాయపరమైన తమ డిమాండ్లు విద్యాసంస్థల యాజమాన్యాలు నెరవేర్చని పక్షంలో విద్యాసంస్థలలో పనిచేస్తున్న డ్రైవర్లను ఏకం చేసి జిల్లావ్యాప్తంగా బంద్ చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో యూనియన్ అధ్యక్షులు దొడ్డిపాటి సారయ్య, గొడిశాల నరేష్, తోట వెంకటరాజ్యం, బొమ్మ శ్రీనివాస్, మాదారపు రాజు, మాచినేని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గర్భిణీలతో అసభ్యంగా మాట్లాడితే సహించం

నవతెలంగాణ-మట్టెవాడ



వరంగల్ తూర్పు సికేఎం మెటర్నరీ హాస్పిటల్ లో గర్భిణీ స్త్రీల పట్ల కొందరి డాక్టర్ల అసభ్యకరమైన మాటలను మాట్లాడుతూ పేషంట్ల పట్ల నిర్లక్ష్యాన్ని వహిస్తున్నారనే ఆరోపణలు బీఎస్పీ నేతల దృష్టికి రావడంతో సోమవారం వరంగల్ తూర్పు బీఎస్పీ అధ్యక్షులు భరత్ ఆధ్వర్యంలో సికెఎం ఆస్పత్రిని సందర్శించారు. వార్డులలో ఉన్న గర్భిణి స్త్రీలతో తాము విన్న ఆరోపణల గురించి ఆరా తీశారు. అనంతరం అందుతున్న వైద్య సేవలు, గర్భిణీలకు అందించే ఆహారంపై గర్భిణీలను అడిగితెలుసుకున్నారు. అనంతరం సమస్యలపై సికెఎం సూపరింటెండెంట్‌ను కలసి రోగుల పట్ల వైద్యుల తీరుపై వినతి పత్రం ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ గర్భిణీ స్త్రీల పట్ల వైద్యుల అసభ్యకర పదజాలాన్ని ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. వైద్యం కోసం వచ్చిన రోగుల పట్ల వైద్యులు తమ ఉదారతను చాటుకోవాలని దైవంతో సమానమైన వైద్యులు తమ దైవత్వాన్ని రోగుల వద్ద ప్రదర్శించాలని కోరారు.ఈ కార్యక్రమం లో జన్ను భరత్ వరంగల్ తుర్పు అధ్యక్షులు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ జన్ను అనీల్,జిల్లా ఇసి మెంబర్ వణం మహేందర్, వరంగల్ తూర్పు మహిళ కన్వీనర్ సోమ లక్ష్మి, తూర్పు కార్యదర్శి ఆకారపు శ్రీకాంత్, మండల మహిళా కన్వీనర్ జన్ను నీలిమ, తూర్పు సోషల్ మీడియా ఇంచార్జీ సిరిమెళ్ళ రాజేష్, 39వ డివిజన్ అధ్యక్షులు మాదాసు రాజు, కుమార్,మంద వినయ్ కుమార్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

సామాజిక ఉద్యమాల ఉపాధ్యాయుడు స్వామి

నవతెలంగాణ-హనుమకొండ



సామాజిక ఉద్యమాల ఉపాధ్యాయుడు ప్రమాదవశాత్తు గత నెల 25న అమరుడైన వారణాసి స్వామి సార్‌కు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో హనుమకొండ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం కూడలి వద్ద సోమవారం శ్రద్ధాంజలి ఘనంగా నివాళులు అర్పించడమైనది ఈ కార్యక్రమంలో స్వామి సార్ ఉద్యమ త్యాగాలను స్వామితో ఉన్న అనుబంధాన్ని పోరాటాలను పలువురు వక్తలు గుర్తు చేశారు. సామాజిక ఉద్యమాలలో దళిత సంఘాలకు చేసిన కృషిని చురుకైన సామాజిక ఉద్యమకారుడు అని ఉపాధ్యాయ వృత్తి చేస్తూనే దళిత సంక్షేమంకై ధనాన్ని ప్రతిభను త్యాగం చేసిన గొప్ప త్యాగశీలి అని ఇతనితో ఉన్న ఉద్యమ జ్ఞాపకాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మంచాల వెంకటస్వామి, పంచాయతీరాజ్ యునైటెడ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు రౌతు రమేష్, డీబీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బండి అశోక్, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి రాజేశ్వరరావు పటేల్, ఉపాధ్యాయ సంఘాల నాయకుడు దండు మోహన్, దళిత మేధావి అడ్వకేట్ పాండుగుల నరసయ్య ,లెక్చరర్ సాధు కుమారస్వామి, సీనియర్ దళిత నాయకులు జక్కుల నరసయ్య, సీనియర్ అంబేద్కర్‌వాది పరమల్ల కృష్ణస్వామి, బిఎస్‌ఐ హనుమకొండ ప్రెసిడెంట్ మోరే రంజిత్‌కుమార్, గడ్డం ప్రవీణ్, జెట్టి విక్రమ్ క్రియాశీలక ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

జెడ్పీ చైర్మన్ జగదీష్ సేవలు మరువలేనివి

నవతెలంగాణ-ఆత్మకూర్



నాడు తెలంగాణ జనసభ నుండి ములుగు జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీష్ నిరుపేదల కోసం పోలీస్ లాఠీల దెబ్బలను సైతం ఎదురించి పోరాడిన యోధుడు అని జిల్లా సర్పంచుల ఫోరం నాయకులు మచ్చిక యాదగిరిగౌడ్ కొనియాడారు. సోమవారం ఆత్మకూర్ మండల కేంద్రంలో కటాక్షపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చదువుకునే రోజుల నుండే నిరుపేదలకు సేవలు చేయడంలో ముందు ఉండేవాడని అయన అందు లో భాగంగానే అప్పుడే ప్రజల కోసం తెలంగాణ జన సభలోచేరి ప్రజలకు సేవ చేసేవాడని కొనియాడారు.

ఆయన లేనిలోటు ములుగు జిల్లా ప్రజలకు తీరని లో టని 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండి వారితో కలిసి సేవ చేసేవారని నీరు పేదల ఇండ్లల్లో వారితో కలిసి ఉన్న రోజులు గుర్తు చేసారు. ఈసమావేశం లో బీఆర్ఎస్ నాయకులు కుడుతల రమేష్,విద్యార్థి విభాగం ఉమ్మడి జిల్లా కార్య దర్శి అర్షం మధుకర్, వంగేటి ప్రభాకర్ పాల్గొన్నారు.

పంట నష్టపరిహారం ఇచ్చేదెన్నడో..?

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్

నవతెలంగాణ-పర్వతగిరి

అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు పరిహారం అందించడం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని,సర్వేలు చేసి నెలలు గడుస్తున్నా పంట నష్టపరిహారం చెల్లించడం లో జాప్యం ఎందుకని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ ఘాటుగా విమర్శించారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటలు గత రెండు నెలల క్రితం కురిసిన అకాల వర్షాలతో పంటలు చేతికొచ్చే సమయంలో పూర్తిగా దెబ్బతిన్నాయని దీంతో రైతన్నలు ఆత్మహత్యలే శరణ్యం అంటూ ఆవేదన చెందుతున్నారన్నారు.ప్రభుత్వం హడావుడి చేసి ఎకరాకు రూ.10 వేల చొప్పున ఇచ్చినట్లుగా హంగామా చేసి ఇప్పుడు అందించడంలో విఫలమైందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు వెంటనే పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

నవతెలంగాణ

జనగామ, మహబూబాబాద్

మంగళవారం 13 జూన్ 2023 6



సీఎం కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లి...

చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-తొర్రూరు

జర్నలిస్టుల సొంతింటి కలను నెరవేర్చిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్ రావుకు రుణపడి ఉంటామని ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యుడు దూలం శ్రీనివాస్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు నాగపురి అశోక్ గౌడ్, జలగం శేఖర్‌లు పేర్కొన్నారు.తొర్రూరులో జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించడాన్ని హర్షిస్తూ జర్నలిస్టుల ఆధ్వర్యంలో సోమవారం డివిజన్ కేంద్రంలోని గాంధీ విగ్రహం ఎదుట సీఎం కేసీఆర్, రాష్ట్ర మంత్రి దయాకర్ రావుల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జర్నలిస్టుల స్థితిగతులు గుర్తించి,వారి బతుకులు బాగుపడాలని మనస్ఫూర్తిగా కోరుకున్న ఏకైక వ్యక్తి మంత్రి దయాకర్ రావు అని తెలిపారు. మండల కేంద్రమైన తొర్రూరులోని పాత్రికేయులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు తొలి దశలో 40 మందికి కేటాయించగా, రెండవ విడతలో మరికొంతమందికి ఇండ్లు రానున్నాయని,ఎవరు ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు నాయకులు దేవరకొండ కష్ణ ప్రసాద్, బిజ్జాల వెంకటరమణ, నారాయణ రాజు, ఆడేం కృష్ణ,లకావత్ యాదగిరి నాయక్, తాటికొండ సదాశివరావు, గిరి కత్తుల శ్రీనివాస్, మెరుగు రమేష్ గౌడ్, చౌడవరపు రాము,ఇమ్మడి రాంబాబు, అశోక్ రెడ్డి,కొయ్యడ సాంబశివ,ఆకుతోట యాకన్న, పంజాల శ్రీకాంత్, శంకర్, పల్లె ఏకాంతం, పంజాల శ్రీకాంత్, చీకటి వీరన్న గౌడ్, చిలకమారి భాస్కర్, కష్ణ,నిమ్మల రవి,ఎడ్ల మహేష్, శీలం సుమంత్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు ప్రధాన పోటీయే కాంగ్రెస్

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

బీఆర్ఎస్ పార్టీకి ప్రధాన పోటీ కాంగ్రెస్ పార్టీయేనని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజక వర్గ ఇంచార్జీ సింగపురం ఇందిర అన్నారు. పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేపట్టే ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరికీ ఉందని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ నిరంకుశ పాలన సాగిస్తున్నదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ పేద, బడుగు, బలహీన వర్గాలు, మహిళలు, రైతులు, ఉద్యోగుల సమస్యల కోసం పనిచేసిందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు జగదీష్ చందర్ రెడ్డి, కీసర దిలీప్ రెడ్డి, అనిల్, మధు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నేలపోగుల గ్రామ 5 వ తరగతి 6 వ తరగతి విద్యార్థులకు బ్యాట్లు, బాళ్లు నేలపోగుల ఎంపిటిసి డాక్టర్ గుగ్గిల నర్సయ్య సోమవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలలో రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గొగు కొమురయ్య, యూత్ నాయకులు గొల్లకొండ నాగరాజు, ఆకుల సాయి, నోముల రజనీకాంత్, గ్రామ పెద్దలు గైని బిక్షగౌడ్ విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌ను కలిసిన బీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-లింగాల గణపురం

మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం నందు నూతనంగా విధులు నిర్వహిస్తున్న తహశీల్దార్ వినయలతని సోమవారం మర్యాద పూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ నేతలు కలిశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కమిటీ చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్, జిల్లా దిశ కమిటీ సభ్యురాలు ఉడుగుల భాగ్యలక్ష్మి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గువ్వల మల్లేశం, బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు అంతగల్ల రామచందర్, మండల యూత్ అధ్యక్షులు గట్టగల్ల శ్రీహరి, సీనియర్ నాయకుడు మల్లారెడ్డి, గట్టగల్ల అనిల్ కుమార్, తదితరులు ఉన్నారు.

టూ కే రన్ యువతకు స్ఫూర్తి : ఏసీపీ

నవతెలంగాణ-పాలకుర్తి

యువతి యువకుల్లో స్ఫూర్తి నింపేందుకే పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 2కె రన్ నిర్వహించామని వర్ధన్నపేట ఏసిపి సుందరగిరి శ్రీనివాసరావు తెలిపారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం పాలకుర్తి దేవరుప్పుల కొడకండ్ల మండలాల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గల రాజీవ్ చౌరస్తాలో 2కె రన్ కార్యక్రమాన్ని పాలకుర్తి సీఐ దేవనపల్లి విశ్వేశ్వర్‌తో కలిసి ఎసిపి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతి యువకుల్లో చైతన్యం నింపేందుకు టూకే రన్ దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు తాళ్ల శ్రీకాంత్, యాకూబ్ హుస్సేన్, మునావత్ రమేష్ నాయక్, డేవిడ్, పాలకుర్తి సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, ప్రజా ప్రతినిధులతో పాటు 800 మంది యువతి యువకులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజనులను విచ్ఛిన్నం చేసేందుకే ప్రభుత్వం కుట్ర

ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్

నవతెలంగాణ-పాలకుర్తి



గిరిజన ప్రజలను విచ్ఛిన్నం చేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పికొట్టేందుకు ఈనెల 20న ఎల్‌హెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో హైదరాబాదులో గల ఇందిరాపార్క్ వద్ద జరిగే నిరసన కార్యక్రమం కరపత్రాన్ని ఎల్‌హెచ్‌పిఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ నరేందర్ పవార్‌తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం మండల కేంద్రంలో గల రాజీవ్ చౌరస్తాలో నరేందర్ పవార్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజేష్ నాయక్, నరేందర్ పవార్‌లు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం 11 బీసీ కులాలను 35 లక్షల జనాభా షెడ్యూల్ తెగల్లో కలపడానికి అసెంబ్లీలో తీర్మానం చేసి, తన కుటిల ప్రయత్నానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలు నాయక్,, రాష్ట్ర ఉపాధ్యక్షులు భూక్యా శ్రీనివాస్ రాథోడ్ ,పాలకుర్తి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు లాకావత్ రవి నాయక్, ధరవత్ సురేష్ నాయక్, జనగాం జిల్లా అధ్యక్షులు గూగులోతు వీరేష్ నాయక్, భూక్యా మల్లేష్ రాథోడ్, లావుడియా భాస్కర్ నాయక్,బానోతు మహేందర్ నాయక్, బోడ మహేందర్ నాయక్, ఆల్ ఇండియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరాయల సాయిలు ,లకావత్ నాగరాజు నాయక్ ,వెంకన్న, శంకర్ నాయక్, హతిరామ్ నాయక్, తిరుపతి నాయక్, వికేఎస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు బొట్టు శ్రీధర్ , తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలలో పండగ వాతావరణం నెలకొనాలి : కలెక్టర్

నవతెలంగాణ-మహబూబాబాద్



గ్రామాలలో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ను పురస్కరించుకుని చేపట్టే గిరిజన ఉత్సవం పల్లె ప్రగతి దినోత్సవం హరితహారం మంచినీళ్ల పండగ వంటి కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని గ్రామాలలో పండుగ వాతావరణం కనిపించాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన అధికారుల సమావేశంలో మాట్లాడారు. మంచినీళ్ల పండగపై మాట్లాడుతూ మరిపెడ వద్ద నిర్మించిన మిషన్ భగీరథ పథకంపై అవగాహన పెంచేందుకు గ్రామాల నుండి రెండు బస్సుల ద్వారా ఎంపిక చేసిన వారిని తరలించాలన్నారు.పల్లె ప్రగతి కార్యక్రమం రంగవల్లులతో మామిడి తోరణాలతో ఆడపడుచుల ముగ్గులతో అందంగా అలంకరించాలని తెలిపారు.గిరిజనులకు కరపత్రాల ద్వారా సాధించిన ప్రగతిని తెలియపరచాల్సిన అవసరం ఉందన్నారు. కొత్తగా ఏర్పడిన గ్రామపంచాయతీలకు భవనాలు మంజూరైనందున శంకుస్థాపనకు చర్యలు తీసుకోవాలన్నారు.గిరిజన ఉత్సవంలో కుల పెద్దలను పిలిచి సన్మానించుకోవాలన్నారు అదేవిధంగా సాంస్కతి కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. తెలంగాణ హరితోత్సవం కార్యక్రమాన్ని అటవీశాఖ అధికారులు చేపట్టాలన్నారు. 8 విడతలుగా హరితహారం కార్యక్రమం నిర్వహించుకున్నామని ప్రస్తుతం 9వ విడత కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఎనిమిది సంవత్సరాలుగా నాటిన మొక్కల వివరాలను సంరక్షింపబడిన మొక్కల వివరాలను ఫ్లెక్సీల ద్వారా తెలియపరచాలన్నారు.అర్బన్ పార్క్ ప్రగతి పై ప్రచారం అవసరమని అదనంగా చేపట్టవలసిన పార్కులపై దృష్టి పెట్టాలన్నారు. ఈ మండల స్థాయి వీడియో కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్లు అభిలాష అభినవ్ డేవిడ్, శిక్షణ కలెక్టర్ పింకేష్ కుమార్, ఫారెస్ట్ అధికారి కృష్ణమాచారి, ఆర్డిఓ కొమురయ్య, జెడ్పి సీఈవో రమాదేవి డిపిఓ నర్మద మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి, దశాబ్ది ఉత్సవాల నోడల్ అధికారులు సూర్యనారాయణ సుధాకర్ సిపిఓ సుబ్బారావు ఇతర అధికారులు మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుడి అంతిమయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేసముద్రం పట్టణానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు మందాటి యకంబరం నిన్న రాత్రి రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందగా, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు పాడే మోసిన మహబూబాబాద్ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ అంతిమయాత్రలో పాల్గొని పార్థీవదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.యకంబరం మరణం వారి కుటుంబానికి తీరని లోటు అని, వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరారు.

ఎమ్మెల్యే వెంట కేసంద్రం మండల పరిషత్ చైర్మన్ ఓలం చంద్రమోహన్, జడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, పిఎసిఎస్ ధన్నసరి చైర్మన్ మర్రి రంగారావు, కేసముద్రం జాతీయ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ హరీష్ నాయక్. కేసంద్రం టిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు నజీర్ అహ్మద్, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

14 నుండి పోలీస్ ఉద్యోగార్థుల సర్టిఫికేట్ వెరిఫికేషన్

నవతెలంగాణ-మహబూబబాద్

పోలీస్ ఉద్యోగాల కోసం రాత పరీక్ష నిర్వహించి అందులో అర్హులైన వారికి సర్టిఫికేట్ వెరిఫికేషన్ చేయుట కొరకు రాష్ట్ర పోలీస్ రిక్రూటమెంట్ బోర్డ్ వారు మహబూబాబాద్ జిల్లా, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు సంబంధించి 7034 మంది ఉద్యోగార్థుల యొక్క సర్టిఫికేట్ వెరిఫికేషన్ ఈ నెల 14 వ తేదీ నుండి 26వ తేదీ వరకు మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో చేయుటకు ఆదేశాలు జారీ చేశారని ఎస్పీ శరత్ చంద్ర తెలిపారు . 14వ తేది నుండి 26వ తేదీ వరకు 11 రోజుల పని దినములలో ప్రతిరోజూ 600 మంది ఉద్యోగార్థుల సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ చేయుటకు జిల్లా పోలీస్ యంత్రాంగం సంసిద్ధం అవుతుందన్నారు. కావున వెరిఫికేషన్ కోసం వచ్చే అభ్యర్థులు తమకు నిర్దేశించిన తేదీలలో మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉదయం 9:00లకు హాజరు కాగలరని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు.

బహుజన్ వాలంటరీ ఫోర్స్ శిక్షణ తరగతులు ప్రారంభం

నవతెలంగాణ-గార్ల

బహుజన్ వాలంటరీ ఫోర్స్(బివిఎఫ్)శిక్షణ తరగతులను బీఎస్పీపార్టీ ఇల్లందు ఇంచార్జ్ బాదావత్ ప్రతాప్, బివిఏప్ రాష్ట్ర కన్వీనర్ రాకేష్ ల చేతుల మీదుగా సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఎస్‌పి అధ్వర్యంలో ప్రారంభమైన ఈ సంస్థ ధూమపానం, మద్యపానం నుండి యువత దూరంగా ఉండాలని యువతకు సందేశం అందించేందుకు కృషి చేస్తుందని చెప్పారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గంలోని యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బహుజనసమాజ్ పార్టీమండల అధ్యక్షుడు అజ్మీర వెంకన్న, నాయకులుచిన్న, గాంధీ, జీవన్, వాసు, రామ్‌కుమార్, వాగ్య, నరేష్ , సంపత్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

బీసీ రుణాలు గౌడ కులస్తులకు వర్తింప చేయాలని వినతి

నవతెలంగాణ-గార్ల

రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు అందిస్తున్న లక్ష రూపాయల సంక్షేమ పథకం జాబితాలో గౌడ కులస్తులను చేర్చి వారికి అవకాశం కల్పించాలని కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మండా రవి, కోలా కుమార్ గౌడ్‌లు డిమాండ్ చేశారు. బిసిలకు ప్రభుత్వం అందిస్తున్న లక్ష రూపాయల సంక్షేమ పథకాన్ని గౌడ కులస్తులకు వర్తింప చేయాలని గౌడ సంఘం ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దారు, ఎంపిడివో కార్యాలయాల ముందు అందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీ ఏరియాలో కూడా కల్లుగీత కార్మికులకు గీత బీమా సౌకర్యం చేకూర్చాలని, గతంలో సొసైటీలు ఉన్నట్లుగా ఏజెన్సీ ఏరియాలో సొసైటీలను పునరుద్ధరించాలని, రాష్ట్రంలో గౌడ్‌లు అందరికీ ఇచ్చినట్లు 50 సంవత్సరాలు పైబడిన గీతా కార్మికులకు ఏజెన్సీ ఏరియాలో పెన్షన్ సౌకర్యం కల్పించాలని తదితర డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దారు, ఎంపిడివోలకు అందించారు. ఈకార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం నాయకులు కత్తి సత్యం, తాళ్లపల్లి కృష్ణ, కందు నూరి శ్రీనివాస్, తోడేటి శ్రీను, సమ్మయ్య, సతీష్,ఉప సర్పంచ్ కందునూరి మహేశ్వరరావు, సత్తి, కందునూరి ఈశ్వర్‌లింగం, నాని, గౌడ్, నాగరాజు, సమ్మయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

బడి బాట పట్టిన విద్యార్థులు

తొలిరోజు నామమాత్రంగా హాజరు



నవతెలంగాణ-పెద్దవంగర

ప్రభుత్వ పాఠశాలలు సోమవారం వడివడిగా పునఃప్రారంభమయ్యాయి. వేసవి సెలవులు ముగిసి దాదాపు రెండు నెలలు ఆటపాటలతో గడిపిన చిన్నారులు పాఠశాల బాట పట్టారు. మొదటి రోజు విద్యార్థులు నామమాత్రంగానే పాఠశాలలకు చేరుకున్నారు. దాదాపు 20 శాతం విద్యార్థులు మాత్రమే ప్రభుత్వ పాఠశాలలకు చేరుకున్నట్లు అధికారులు వెల్లడించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు యథావిధిగా కొనసాగాయి. పలు పాఠశాలల్లో అటెండర్లు లేకపోవడంతో విద్యార్థులే తరగతి గదులను శుభ్రం చేసుకోవాల్సి వచ్చింది. ఈ విద్యా సంవత్సరానికి విద్యార్థులకు పూలు అందించి ఉపాధ్యాయులు స్వాగతం పలికారు.

పాఠశాలను ఆకస్మిక తనిఖీ డీఈవో

నవతెలంగాణ-నెల్లికుదురు

నెల్లికుదురు ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించినట్టు జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం రోజు పిల్లలు, ఉపాధ్యాయులు హాజరు శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి పాఠశాలను సందర్శించిన సమయానికి ఒక్క విద్యార్థి కూడా పాఠశాలలో లేనందుకు అసహనం వ్యక్తం చేసి ఆ పాఠశాల ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చెందారు. అవసరమైతే మీపై చర్య తీసుకుంటామని హెచ్చరించారు. పాఠశాలకు విధి నిర్వహణలో సక్రమంగా నిర్వహించాలని విద్యార్థులను పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి వారిని హాజరు శాతం పెంచే విధంగా కృషి చేయాలని అన్నారు.ఆయన వెంటఉపాధ్యాయుడు మందుల శ్రీరాములు ఆ పాఠశాల ఉపాధ్యాయులను పాల్గొన్నారు.

గడ్డి వాము దగ్ధం

నవతెలంగాణ-నెల్లికుదురు



మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన పాశం యాకయ్యకు చెందిన పది ఎకరాల గడ్డివాము దగ్ధమైందని, సుమారు లక్ష రూపాయల నష్టం వాటిల్లిందని బాధితుడు పాశం యాకయ్యను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 ఎకరాల వచ్చినటు వంటి గడ్డిని కట్టలు కట్టి వాము పెట్టు కున్నానని అదిదగ్ధం అవడంతో ఇప్పుడు పశు గ్రాసం లేక పోవడంతో పశువులు మేత లేక చనిపోయే ప్రమాదం ఉందని,సుమారు లక్ష రూపాయలు నష్టం వాటిల్లడంతో ఆర్థికంగా ఎంతో ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొన్నదని నన్ను ప్రభుత్వం ఆదుకోవాలని కోరినట్లు తెలిపారు.

చేతివృత్తిదారులు అందరూ దరఖాస్తు చేసుకోవాలి : జాతీయ బీసీ సంఘం

నవతెలంగాణ-మల్హర్‌రావు

భూపాలపల్లి జిల్లాలోని చేతివృత్తుదారులు అందరూ మీ సేవలో దరఖాస్తులు చేసుకోవాలని బిసి జాతీయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి విజయగిరి సమ్మయ్య విజ్ఞప్తి చేశారు. మండలంలోని కొయ్యూర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేతివృత్తుల, కుల వత్తుల వారికి రూ.లక్ష ఆర్థిక సాయం అం దిస్తోందన్నారు. గత ప్రభుత్వాలు బీసీ కులవృత్తులను గుర్తించలేదన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బీసీలకు పట్ల చిన్నచూపు చూస్తోంద న్నారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం బీసీ కులగనగన ఎందుకు చేస్తలేదో చెప్పాలన్నారు.బీసీలకు బిసిమంత్రిత్వశాఖ, రిజర్వేషన్లు బీసీలకు ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు. బిజెపి బీసీల ఓటు బ్యాంకును వాడుకొని వదిలేసిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వందశాతం సబ్సిడీతో ఒక్కరికి రూ.లక్ష అందిస్తోందన్నారు. బీసీ కుల వత్తులవారు పథకానికి ఆన్లైన్ అప్లికేషన్ ఈనెల 20వ తేదీ లోపు మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్ గ్రామానికి చెందిన వీరవేణి రాంచరణ్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందింది. బాధిత కుటుంబాన్ని సోమవారం చెల్పూర్ మొరంగడ్డ వినాయక యూత్ పరామర్శించి రూ.20,600 ఆర్థిక సహాయం అందించారు.

నకిలీ కల్తీ విత్తనాలను అరికట్టాలి

యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సందీప్

నవతెలంగాణ- కాటారం

ఖరీఫ్ సీజన్ ప్రారంభం దష్ట్యా మండలంలో నకిలీ విత్తనాలను అరిక ట్టాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్ డిమాండ్ చేశారు. సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కల్తీ, నకిలీ విత్తనాలను అరికట్టడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రైతులు పంటలు సాగు చేసుకునేందుకు సిద్ధంగా ఉన్న తరుణంలో సంబం ధిత అధికారులు కల్తీ నకిలీ విత్తనాలు రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. మూడు సంవత్సరాలలో నకిలీ విత్తనాల వల్ల పంటలు నష్టపోయి, పెట్టిన పెట్టుబడి రాక అధిక సంఖ్యలో నష్టం జరిగడం వల్ల రైతులు ఆత్మ హత్యలు చేసుకోవడం జరిగిందని అన్నారు. ఇప్పటికైనా ఈ సీజన్లో కల్తీ నకిలీ విత్తనాలు చలామని కాకుండా సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని, రైతులకు న్యాయం చేయాలని కోరారు. సంబంధిత అధికారులు పెద్ద ఎత్తున షాపుల తనికి నిర్వహించి నకిలీ కల్తీ విత్తనాలు మార్కెట్లోకి రాకుండా పూర్తిస్థాయి నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. లేనిపక్షంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రైతులకు న్యాయం జరిగేంత వరకు పెద్ద ఎత్తున సమరశీల పోరాటం చేస్తామని వారు తెలిపారు.

శ్రీపాద ట్రస్టుచైర్మన్ శీను బాబు ఆశీర్వచనాలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని బెగులూర్‌లో పట్టేం శేఖర్-వనిత బొమ్మ పూర్‌లో సట్ల రాజు హారిక వివాహ రిసెప్షన్ జరిగింది. శ్రీపాద ట్రస్టు చైర్మన్ శీనుబాబు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. బొమ్మపూర్ గ్రామంలో ఇటీవల చనిపోయిన ములకల బానమ్మ కుటుంబాన్ని పరామ ర్శించారు.ఆయనవెంట మండల సీనియర్ నాయకులు, యూత్ నాయకులు మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దుద్దిళ్ళ శ్రీనుబాబుకు సన్మానం

మండలంలోని కాళేశ్వరంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాడుగుల పవన్ శర్మ నూతన గృహ ప్రవేశం వేడుకలు జరిగాయి. దుద్దిల్ల శ్రీను బాబు పాల్గొనగా శాలువాతో సత్కరించారు.

టెన్త్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలకు సర్వం సిద్ధం

జిల్లా విద్యాశాఖ అధికారి జి.పాణిని

నవతెలంగాణ - ములుగు

2023 మార్చిలో పదవ తరగతి వార్షిక పరీక్షలు రాసి ఉత్తీర్ణులు కానివారు, అనుపస్థితి అయిన విద్యార్థులు ఈనెల 14 నుండి జరగబోయే పరీక్షలకు హాజరుకావాలని జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని సోమవారం తెలిపారు. ములుగు జిల్లాలో బండారుపల్లి ఆదర్శ పాఠశాలలో సప్లమెంటరీ విద్యార్థుల కోసం పరీక్షా కేంద్రం ఏర్పాటు చేశామన్నారు.విద్యార్థులు సకాలంలో పరీక్షకు హాజరుకావాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు తగు సూచనలు చేసి సకాలంలో హాజరయ్యేట్లు సూచనలు చేయాలని తెలిపారు. అనంతరం ఏసీజీఈ అప్పని జయదేవ్ మాట్లాడుతూ ములుగు జిల్లాలో 229 మంది విద్యార్థులు సప్లమెంటరీ పరీక్షలకు హాజరు కాబోతున్నారని తెలిపారు. వారి కోసం టీఎస్ఎంఎస్ బండారుపల్లి పాఠశాలలో ఏర్పాట్లు చేశామన్నారు. ఇప్పటికే ప్రభుత్వ పరీక్షల విభాగం నుండి ఫెయిల్డ్ నామినల్ రోల్స్, హాల్ టికెట్లు అందజేశారన్నారు.

నారాయణరెడ్డి ఆశీర్వచనాలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని సూరారం గ్రామానికి చెందిన మండల విలేకరి తూడిచెర్ల రమ-దుర్గయ్య కుమార్తె సాత్విక కర్ణవేదన సోమవారం జరిగింది. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారం సహకార బ్యాంకు చైర్మన్ చల్లా నారాయణరెడ్డి హాజరై ఆశీర్వదించారు. వారి వెంట స్థానిక సర్పంచ్ నాగుల లక్ష్మారెడ్డి, ఉపసర్పంచ్ చల్లా రమేష్, మహేష్, సమ్మయ్య, జీవన్, రాజు,గోగుల రాజేష్, కొండా రాము, నాయకులు తదితరులు ఉన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

ఎంపీడీవో రామయ్య

నవతెలంగాణ-చిట్యాల

మండల సర్వేసభ్య సమావేశం మంగళవారం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో రామయ్య తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించబడే సర్వసభ్య సమావేశానికి మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు మండల ప్రగతి నివేదికలతో హాజరు కావాలని ఎంపీడీవో రామయ్య కోరారు.

నేడు నిరుద్యోగ యువతకు జాబ్ మేళా

జిల్లా ఉపాధి అధికారి కుమారస్వామి

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా లోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేటు రంగంలో ఉద్యోగాలను కల్పించుటకు నేడు(మంగళవారం) ములుగు జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ములుగు జిల్లా ఉపాధి అధికారి కుమార స్వామి సోమవారం ప్రకటనలో తెలిపారు. ఎస్విఎస్ స్కిల్స్ అకాడమీ కంపెనీలో ఇంటర్, ఏదైనా డిగ్రీ తో మంచి వాక్చాతుర్యం కలిగి ఉండి 30ఏండ్ల లోపు కలిగిన వారికి అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఎంపికైన వారికి పారితోషికం18000 రూపాయలు, కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్ గా వరంగల్ , ఖమ్మం, కరీంనగర్ జిల్లాల యందు పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు. అర్హత ఆసక్తి గల నిరుద్యోగ యువత బయోడాటాతో ఉదయం 11.00 గంటలకు ములుగు జిల్లా ఉపాధి కార్యాలయం లో జరుగు జాబ్ మేళాకు హజరుకావాలాన్నరు. మరిన్ని వివరాలకు 8297338888 లో సంప్రదించాలని కోరారు.

వీహెచ్ఎల్‌సీ హెల్ప్ లైన్ సెంటర్ మంజూరు

ప్రిన్సిపాల్ డాక్టర్ రహత్ ఖాన్

నవతెలంగాణ-మహదేవపూర్


మహాదేవపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వీహెచ్ఎల్‌సీ కేంద్రం మంజూరు అయిందని ప్రిన్సిపాల్ డాక్టర్ రహత్ ఖాన్ ప్రకటనలో తెలిపారు. డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశం పొందాలనుకుస విద్యార్థులు ఆన్లైన్లో తలెత్తే సమస్యలను లోపాలను సరిదిద్దేందుకు కళాశాలకు అవకాశం లభించినట్లు అయిందని అన్నారు. దూరంలో ఉన్న భూపాలపల్లికి వెళ్ళవలసిన అవసరం లేదని అన్నారు. ఏమైనా వెబ్ ఆప్షన్లు ఇచ్చే సమయంలో సమస్య ఉన్నట్లయితే కళాశాలలో దోస్త్ కోఆర్డినేటర్ రమేష్, రసాయన శాస్త్ర అధ్యాపకులను సంప్రదించి లోపాలను సరిదిద్దుకొని డిగ్రీలో ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ సదవకాశాన్ని మహాదేవపూర్ చుట్టుపక్కల ఇంటర్ పాస్ అయిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.





జెడ్పీ చైర్మెన్ జగదీష్‌కు ఘన నివాళి





నవతెలంగాణ - ములుగు

ములుగు మండలంలోని మల్లంపల్లి గ్రామ జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీష్ ఆకస్మిక మరణం చెందిన విషయం విదితమే. కుసుమ జగదీష్ పార్థివదిహానికి కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క సోమవారం నివాళి అర్పించారు. అనంతరం అంతిమ యాత్ర లో సీతక్క పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పటేల్, జిల్లా యూత్ అధ్యక్షులు బానోత్ రవిచందర్ , మండల అధ్యక్షులు చాంద్ పాషా, వర్కింగ్ ప్రెసిడెంట్‌లు చంద్రమౌళి, భరత్ కుమార్, ఎంపీటీసీ మావూరపూ తిరుపతిరెడ్డి, మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ పార్థివ దేహాన్ని జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు రియాజ్ మీర్జా పుష్పాంజలి ఘటించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. చైర్మన్ హఠాన్మరణం ములుగు నియోజకవర్గ ప్రజలకు తీరని లోటని ములుగు నియోజకవర్గాన్ని అభివద్ధి బాటలో ముందుకు సాగడంలో మమ్మల్ని కూడా భాగస్వాములు చేసి ముందుకు వెళ తూ ఎల్లప్పుడూ అభివృద్ధి కోసమే తపనపడే చైర్మన్‌కి కన్నీటి వీడ్కోలు తెలిపారు.

ములుగు జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీష్ అంతిమ యాత్రలో ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ పాల్గొన్నారు. సోమవారం మల్లంపల్లి గ్రామంలో ములుగు జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జగదీష్ అన్న పార్థివ దేహానికి నివాళులర్పించి,అంతిమ యాత్రలో తస్లీమా పాల్గొన్నారు.

ఉద్యమకారుల ఆధ్వర్యంలో

తెలంగాణ ఉద్యమకారుడు జడ్పీ చైర్మన్, పార్టీ జిల్లా అధ్యక్షులు కుసుమ జగదీశ్ భౌతికకాయానికి ఉద్యమకారులు ఘనంగా నివాళులర్పించారు. జగదీశ్ అమర్ రహే అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం ఉద్య మకారుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు మురాహరి బిక్షపతి మాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం పని చేస్తూ ఆరోగ్యాన్ని కూడా లెక్క చేయకుండా తన జీవితాన్ని త్యాగం చేసిన జగదీశ్ అన్న ఉద్యమకారులు, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోతాడనీ తెలిపారు. అనంతరం అంతిమయాత్ర లో పాల్గొన్నారు. జిల్లా కన్వినర్ పత్తి గోపాల్ రెడ్డి, ఊట్ల మోహన్,లైశెట్టి రవిరామన్, అజ్మీరా సురేష్, లకావత్ చందూలాల్, అబ్బ గోపాల్ రెడ్డి, రాజేందర్, బత్తుల రాణి,మరియు పెద్ద ఎత్తున ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

మల్లంపల్లి మండల సాధన సమితి ఆధ్వర్యంలో

మల్లంపల్లిని మండలం చేసి జగదీష్ ఆత్మకు శాంతి చేకూర్చాలనీ మల్లంపల్లి మండల సాధన సమితి నాయకులు మంత్రి కేటీఆర్ ను కోరారు. తెలంగాణ వాది, ఉద్యమ నేత ములుగు జిల్లా జెడ్పిచైర్మన్ కుసుమ జగదీశ్వర్ అకాల మరణం తో మల్లంపల్లి ప్రజానీకం తో పాటు బిఆర్ఎస్ శ్రేణులు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. ఆయనకు నివాళులు అర్పించేందుకు సోమవారం మల్లంపల్లికి వచ్చిన తెలంగాణ మంత్రి కెటిరామారావు జగదీశ్వర్ పార్థివాదేహానికి నివాళులు అర్పించిన అనంతరం వారి కుటుంబంతో ప్రత్యేకంగా మాట్లాడారు. తదుపరి ప్రెస్ మీట్ అనంతరం మల్లంపల్లి మండల సాధన సమితి అధ్యక్షుడు గోల్కొండ రాజు కేటీఆర్ తో మాట్లాడుతూ జగదీశ్ అన్నా తన సొంత గ్రామాన్ని మండలంగా చేసుకునేందుకు చాలా తపించాడని, తన చిరకాల వాంఛ గా ఉన్న మల్లంపల్లి ని మండలంగా ఏర్పాటు చేసి అయన ఆత్మకు శాంతి చేకూర్చాలని, జగదీశ్ అన్న పేరు మీదనే మండలాన్ని ఏర్పాటు చేసి తద్వారా కుసుమ జగదీశ్వర్ అన్న కు ఘనమైన నివాళులు అర్పించాలని కోరారు. ఇందుకు కేటీఆర్ ఆశజనాకంఘా బదులిచ్చారన్నారు. అక్కడే ఉన్న పళ్ళ రాజేశ్వర్ రెడ్డి సాధన సమితి కి బాదులిస్తూ మండలం ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సాధన సమితి నాయకులు గోల్కొండ రాజు, కానుగంటి సతీష్,ఎడ్ల అనిల్ రెడ్డి, కుక్కల సంపత్, గాజు అజయ్,అల్లపురాజు,బక్కి నాగరాజు,జింక వేణు, భాష బోయిన సురేష్, శ్రీకాంత్ గౌడ్,నాయకుల శేఖర్, పోనుగంటి రవి, తూర్పాటి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో...

తెలంగాణ ఉద్యమ నాయకుడు, ములుగు జిల్లా పరిషత్ చైర్మన్ అకాల మరణం ములుగు ప్రజలకు జిల్లా ఉద్యోగులకు తీరని లోటు అని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల జేఏసీ నాయకులు అన్నారు.అకాల మరణం చెందిన ములుగు జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీష్ భౌతిక కాయానికి నివాళులు అర్పించిన అనంతరం వారు మాట్లాడారు. ఉద్యోగ ఉపాధ్యాయులు అన్న అని పిలవగానే ఆయనకు ఉన్న పరిధిలో ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై కషి చేసిన వ్యక్తి అని కొనియాడారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తుతెచ్చుకొని తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల జేఏసీ ములుగు జిల్లా కన్వీనర్ మడుగురి నాగేశ్వరరావు, తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు గుల్లగట్టు సంజీవ కోశాధికారి కలాలి మొగిలి, సిపిఎస్ ఉద్యోగ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు అన్నవరం రవికాంత్, పలువురు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో...

పలిమెల : బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు, జిల్లా పరిషత్ చైర్మన్, ములుగు నియోజకవర్గ ఇంచార్జి కుసుమ జగదీశ్ పార్థివ దేహాన్ని సందర్శించి పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ భూపాలపల్లి జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్శిని పూలమాల వేసి నివాలుళు అర్పించారు. తెలంగాణ ఉద్యమ పోరాటంలో, ములుగు జిల్లా అభివద్ధిలో జగదీశ్ పాత్ర ఎంతో కీలకం అన్నారు. వారి మరణం బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని, పార్టీ కోసం ప్రజల కోసం అను నిత్యం ఎంతో కషి చేసే వారని అన్నారు. ములుగు జిల్లా ఒక్క ఉద్యమ నాయ కున్ని , ఒక్క గొప్ప రాజకీయ నాయకున్ని, విప్లవ కారున్ని కోల్పోయిందని అన్నారు. తమజిల్లా(జయశంకర్ భూపాలపల్లి) నాయకులతో ఎంతో సన్నిహి తంగా ఉంటూ అనేక విషయాలలో తమకు సహకరించిన నేత ఇక లేడనే విషయం తమను కలిసివేసిందన్నారు. వ్యక్తిగతంగా తమకు ఎంతో నష్టమని దగ్గరగా వుండే ఆప్తమిత్రుడైన జగదీష్‌ను కోల్పోవడం బాధాకరమనిఅన్నారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.





పుట్ట ఘన నివాళి

మల్హర్‌రావు : గుండెపోటుతో అకాల మతి చెందిన ములుగు జిల్లా పరిషత్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కుసుమ జగదీష్‌కు పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ పుట్ట మధూకర్, భూపాల పల్లి జిల్లా పరిషత్ చైర్పర్సన్ జక్కు శ్రీ హర్షిని రాకేష్ ఘన నివాళులు అర్పించారు. ములుగు జిల్లా మల్లంపల్లి గ్రామంలోని కుసుమ జగదీష్ పార్థివ దేహన్నిసందర్శించి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. కుసుమ జగదీష్ మతి పార్టీకి తీరని లోటని, పార్టీ కోసం ప్రజల కోసం నిత్యం ఎంతో కషి చేసే వారని కొనియాడారు. ఆప్తమిత్రుడైన జగదీష్‌ను కోల్పోవడం చాలాబాధాకరమని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వేడుకుంటున్నట్లు చెప్పారు.

13న మహిళా సంక్షేమ దినోత్సవం నిర్వహణ

జిల్లా కలెక్టర్ యస్ క్రిష్ణ ఆదిత్య

నవతెలంగాణ - ములుగు

జూన్ 13న మహిళా సంక్షేమ దినోత్సవం ఏటూరునాగారంలో శ్రీనివాస కళ్యాణ మండపంలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ యస్. క్రిష్ణ ఆదిత్య సోమవారం తెలిపారు.జూన్ 13న జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా సంక్షేమ దినోత్సవం ఏటూరు నాగారం లోని శ్రీనివాస బాను హాస్పటల్, బస్సు స్టాండ్ వద్ద గల శ్రీనివాస కళ్యాణ మండపంలో ఉదయం 10 గంటల నుండి నిర్వహించబడును. ప్రజా ప్రతినిధులు, అధికారులు, మహిళలు, ప్రజలు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

జీఎస్సార్ పరామర్శ

నవతెలంగాణ టేకుమట్ల

మండలం లోని రాఘవాపూర్ గ్రామానికి చెందిన ఈరవేణి సురేందర్, భూర్నాపల్లి గ్రామానికి చెందిన కందుల రాజేశ్వరి ఇటీవల మతి చెందడం జరిగింది. కాగా సోమవారం మతుల కుటుంబ సభ్యులను టిపిసిసి సభ్యుడు, భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణ రావు పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వీరేషం, కొమురయ్య, కిరణ్, రవీందర్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి విరాళం

నవతెలంగాణ-మంగపేట :

మండలంలోని బుచ్చంపేటకు చెందిన ముత్యం గణేష్ (19) ఇటీవల మతి చెందగా గ్రామానికి చెందిన ' బుచ్చంపేట అప్ డేట్స్ ' అనే వాట్సాప్ గ్రూపు మిత్రులు విరాళాలు సేకరించి గణేష్ కుటుంబానికి అందజేశారు. సోమవారం ఆయన దశదినకర్మకు హాజరైన గ్రూపు మిత్రులు గణేష్ తల్లి తండ్రులను పరామర్శించి దాతల ద్వారా సేకరించిన 19 వేల 7 వందల అందజేసినట్లు తెలిపారు. ఇప్పటికే వాట్సప్ గ్రూపు ద్వార గ్రామంలోని పలువురు కుటుంబాలను తాము ఆదుకున్నట్లు అడ్మిన్లు తెలిపారు. కార్యక్రమంలో ఉగ్గుమల్ల గణేష్, మద్దెల లక్ష్మణ్, పడకండి బ్రహ్మాచారి, ముత్యం రాము, కుంట్ల వీరారెడ్డిలు పాల్గొన్నారు.